TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 79 | శనివారం 15-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## రాహుల్, కేటీఆర్‌లు ఐరన్‌లెగ్స్

### వారే మా బ్రాండ్ అంబాసిడర్లు

**మైనారిటీల ఓట్లతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం: బండి సంజయ్**

హైదరాబాద్, నవంబరు 14:
'తెలంగాణలో కేటీఆర్.. దేశంలో రాహుల్ గాంధీలు ఐరన్‌లెగ్‌లు.. వారే మాకు బ్రాండ్ అంబాసిడర్లు' అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోగా.. తెలంగాణలో కాంగ్రెసకు బీఆర్ఎస్ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందన్నారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెసకు మనుగడ కష్టమని చెప్పారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంజయ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. 'కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక జీహెచ్ఎంసీలో ఆ పార్టీ బలం 99 నుంచి 56కు పడిపోయింది. ఉప ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతూనే ఉంది. చెల్లెలు ఓడిపోయింది. ఆమె పార్టీకి దూరమయ్యారు.

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఘన స్వాగతం

విశాఖపట్నం, నవంబర్ 14



భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ శుక్రవారం విశాఖపట్నానికి చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, విమానాశ్రయంలో స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆతిథ్యాన్ని అందించింది. ఈ స్వాగత కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్‌మోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఉపరాష్ట్రపతిని స్వాగతించారు. ఉపరాష్ట్రపతి పర్యటనను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నంలో అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. భద్రత, రవాణా, స్వాగత కార్యక్రమాలు సమన్వయంతో నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను నియమించారు. పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పలువురు రాష్ట్ర ప్రతినిధులతో సమావేశం కానున్నారు. విశాఖపట్నం అభివృద్ధి, సముద్రతీర నగర ప్రాధాన్యత, భవిష్యత్ కార్యక్రమాలపై కూడా చర్చలు జరగనున్నట్లు అధికార వర్గాలు తెలిపారు.

# పెట్టుబడుల ధమాకా

**తొలి రోజు రూ.8,26,668 కోట్ల ఎంవోయూలపై సంతకాలు**

**ముందురోజుతో కలిపి రూ.11,91,972 కోట్లకు ఎంవోయూలు**


**13,32,445 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 41 ఒప్పందాలు**

**మంత్రుల ఆధ్వర్యంలో మరో 324 సంస్థలతో అవగాహన**




**విశాఖపట్నం, నవంబరు 14:** విశాఖలో శుక్రవారం ప్రారంభమైన సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో మొదటి రోజు పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. రూ.8,26,668 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 365 కంపెనీలు అవగాహనా ఒప్పందాలు చేసుకున్నాయి. వీటితో 12.05 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ముందురోజు గురువారం కుదిరిన ఒప్పందా లను కూడా కలుపుకొంటే 400కిపైగా కంపెనీలు మొత్తం రూ.11,91,972 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకోవడం విశేషం. వీటి ద్వారా 13,32,445 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. వీటిలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 41 ఒప్పందాలు జరుగగా.. మంత్రుల ఆధ్వర్యంలో మరో 324 ఒప్పందాలు కుదిరాయి. శుక్రవారం కుదిరిన ఎంవోయూల్లో అత్యధికం 121 వాణిజ్యం, పరిశ్రమలకు చెందినవే. తర్వాతి స్థానంలో ఐటీ ఈ అండ్ సీ 95, విద్యుత్ రంగానికి సంబంధించి 44 ఒప్పందాలు జరిగాయి. ఈ సదస్సులో శుక్ర, శనివారాల్లో కలిపి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేయగా.. సదస్సుకు ముందే పలువురు ఒప్పందాలు చేసుకోవడంతో శుక్రవారం నాటికే పెట్టుబ డులు రూ.11.91 లక్షల కోట్లు దాటిపోయాయి. సీఎం సమక్షంలో ఎంవోయూలు కుదుర్చుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, జెఎం బక్సీ, రిలయన్స్, టాటా పవర్, శ్రీ సిమెంట్, హెచ్ఎసఎల్, పతంజలి ఫుడ్స్ వంటివి ఉన్నాయి. ఇవి పెట్టే పెట్టుబడులు రూ.3,50,186 కోట్లు కాగా.. లభించే ఉద్యోగావకాశాలు 4,16,290 వరకు ఉంటాయి. కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దనరెడ్డి, సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు. సీఆర్‌డీఏలో రూ.36,648 కోట్లు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌లో రూ.1,680 కోట్లు, మున్సిపల్ డైరెక్టరేట్‌కు రూ.1,800 కోట్లకు ఎంవోయూలు జరిగాయి. కార్యక్రమంలో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ తేజస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్ జెండా..

### ఉప ఎన్నికలో హస్తం పార్టీ విజయభేరి

2 లో..

**హైదరాబాద్ సిటీ, నవంబరు 14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించింది! రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ఇక్కడ మూడు రంగుల జెండా ఎగిరింది! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖాతాలో మరో ఉప ఎన్నిక విజయం నమోదైంది! సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలి అనుకున్న బీఆర్ఎస్ ఆశలు గల్లంతై.. కాంగ్రెసకు కొత్త ఊపిరి వచ్చింది. ఇక్కడ హోరాహోరీ పోరు ఉంటుందన్న ఎగ్జిట్ పోల్స్, రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ ఏకపక్ష విజయం నమోదు చేసింది. ఆ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌కుమార్ యాదవ్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌పై 24 వేల పైచిలుకు ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. తమ కుటుంబం నుంచి ఒకరు శాసనసభలో అడుగు పెట్టాలన్న తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ఆకాంక్షను నెరవేర్చి గెలుపును బహుమతిగా ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సిటింగ్ స్థానాన్ని కోల్పోగా.. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి డిపాజిట్ కూడా దక్కలేదు. డిపాజిట్ దక్కించుకోవడానికి కావాల్సిన ఓట్లలోనూ సగం దూరంలోనే ఆయన నిలిచిపోయారు. నియోజకవర్గంలో 4.01 లక్షలకుపైగా ఓట్లు ఉండగా.. 1.94 లక్షలకుపైగా ఓట్లు (48.49 శాతం) పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థికి 98,988, బీఆర్ఎస్ అభ్యర్థికి 74,259 ఓట్లు వచ్చాయి. 17,061 ఓట్లతో బీజేపీ డిపాజిట్ దక్కించుకుంది. మిగిలిన అభ్యర్థులెవరికీ కనీసం 240 ఓట్లు కూడా దాటలేదు. నోటాకు 924 ఓట్లు పోలవడం విశేషం. ఈనెల 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగగా.. శుక్రవారం యూసుఫగూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. షేక్‌పేట డివిజన్‌కు సంబంధించిన ఓట్లు లెక్కించిన మొదటి రౌండ్‌లో కాంగ్రెసకు కేవలం 47 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చింది. ఈ రౌండ్‌లో నవీన్‌కు 8,911 ఓట్లు, సునీతకు 8,864 ఓట్లు వచ్చాయి. దీంతో, పోరు హోరాహోరీగా ఉంటుందని భావించారు. కానీ, రెండో రౌండ్ నుంచి హస్తం హవా కొనసాగింది. రెండో రౌండ్‌లో 2,948 ఓట్ల ఆధిక్యం రాగా.. అక్కడి నుంచి ఏడో రౌండ్ వరకూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం క్రమేణా పెరుగుతూ వచ్చింది. ఆ రౌండ్లో అత్యధికంగా 4000 ఓట్ల ఆధిక్యం వచ్చింది. చివరకు, హోం ఓటింగ్‌తో కలిపి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. విజేత నవీన్ యాదవ్‌కు రిటర్నింగ్ అధికారి సాయిరాం గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు. నిజానికి, జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఏర్పాటైన తొలిసారి, ఉమ్మడి రాష్ట్రంలో 2009లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా విష్ణువర్ధన్ రెడ్డి గెలుపొందారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో టీడీపీ తరఫున, 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగానూ మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడ కాంగ్రెస్ విజయం సాధించినట్లయింది.

# బిహార్‌లో ఎన్డీయే ప్రభంజనం

- **మొత్తం 243 సీట్లకుగాను 202 చోట్ల గెలుపు - 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ.. జేడీయూకు 85**
- **మోదీ మ్యాజిక్.. ఫలించిన నితీశ్ అభివృద్ధి మంత్రం - నితీశ్‌కు మహిళలు, బీసీల మంగళ హారతులు**
- **కూటమి విజయంలో చిరాగ్ పాసవాన్ కీలక పాత్ర - ముస్లిం మెజారిటీ ప్రాంతాల్లోనూ బీజేపీ గెలుపు**
- **మహాగఠ్ బంధన్‌కు మహా గట్టి దెబ్బ.. 35 సీట్లకే పరిమితం - బిహారీలను ఇంకా వీడని 'జంగిల్ రాజ్' భయం**
- **6 సీట్లకే కాంగ్రెస్ పరిమితం.. మజ్లిస్ ఖాతాలో 5 సీట్లు - సీఎంగా మరోసారి నితీశ్‌కుమారే!**



**పాట్నా నవంబర్ 14 :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో డబుల్ ఇంజిన్ సర్కారు దుమ్మురేపింది. మోదీ, నితీశ్ కుమార్ జోడీ అద్భుతం చేసింది. ఎన్నికల్లో ఆరింట ఐదొంతుల సీట్లను సాధించి విజయ దుందుభి మోగించింది! రాష్ట్ర అసెంబ్లీలో 243 స్థానాలుంటే ఎన్డీయే 202 సీట్లలో ఘన విజయం సాధించింది. ఇక్కడ బీజేపీ ఏకంగా 88 శాతం స్ట్రైక్ రేట్‌ను సాధించింది! ఆ పార్టీ 101 సీట్లలో పోటీ చేసి ఏకంగా 89 స్థానాల్లో విజయం సాధిస్తే.. పవన్ కల్యాణ్ తరహాలోనే బిహార్లో చిరాగ్ పాసవాన్ ఫీనిక్స్ పక్షిలా ఎదిగి.. 68% స్ట్రైక్ రేట్‌ను సాధించారు! గత ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుకే పరిమితమైన ఆయన.. ఈసారి 28 సీట్లలో పోటీ చేసి 19 స్థానాల్లో తన పార్టీని గెలిపించారు. ఇక, సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ కూడా 101 సీట్లలో పోటీ చేసి 85 స్థానాల్లో గెలుపును సొంతం చేసుకుంది.

మిగతా 2లో...

## కాంగ్రెస్ డబ్బులిచ్చి గెలిచింది

**ఉప ఎన్నిక ఫలితంపై సమీక్షించుకుంటాం: కిషన్‌రెడ్డి**



**న్యూఢిల్లీ, నవంబరు 14:** జూబ్లీహిల్స్‌లో ఏనాడూ తమ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గానీ, కార్పొరేటర్‌గా గానీ గెలవలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక స్థానం తమ పార్టీ ప్రాతినిధ్యం ఉన్న పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి రావడంతో తప్పనిసరిగా ఓ రాజకీయపార్టీగా ఎన్నికలో పాల్గొన్నామని చెప్పారు. భారత మండపంలో జరుగుతున్న ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో తన శాఖలకు సంబంధించిన పెవిలియన్‌లను కిషన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలను సమీక్షించు కుంటామన్నారు. జూబ్లీహిల్స్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నందుకు రేవంత్‌కు జనాలు ఓటేశారా? కాదు.. డబ్బులిచ్చి కాంగ్రెస్ గెలిచిందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కోట్లాది రూపాయలను పంచాయని, దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈవీఎంలు బిహార్‌లో పనిచేయలేదా? జూబ్లీహిల్స్‌లో మాత్రమే సరిగ్గా పనిచేశాయా? అనే ప్రశ్నకు రాహుల్‌గాంధీ సమాధానమివ్వాలన్నారు. బిహార్ ఫలితాలు ఎన్డీయే ప్రభుత్వం చేసిన అభివృద్ధికి అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు.

## కర్మ హిట్స్ బ్యాక్!

**తప్పుచేసేవారు ఎవరైనా గట్టిగా చెబుతా**

**మెదక్ జిల్లా నర్సాపూర్, రెడ్డిపల్లి పర్యటనలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



హైదరాబాద్/మెదక్/నర్సాపూర్, నవంబరు 14:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత చేసిన ఎక్స్‌లో చేసిన పోస్ట్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. శుక్రవారం సాయంత్రం ఆమె 'కర్మ హిట్స్ బ్యాక్.. (కర్మ ఎవరినీ వదలిపెట్టదు)' అంటూ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ ఎవరిని ఉద్దేశించి పెట్టారంటూ.. రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లోనూ చర్చ కొనసాగుతోంది. బీఆర్ఎసలో అంతర్గతంగా ఇబ్బందులున్నాయని చెబుతూనే.. పలువురు ముఖ్య నేతలపై విమర్శలు చేయడంతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె చేస్తున్న వ్యాఖ్యలు బీఆర్ఎసకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. కవిత వ్యవహార శైలి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయం

**ఆర్ఎస్ బ్రదర్స్ సమీకరణ ఫలించింది!.. జూబ్లీహిల్స్ ఫలితంపై ఆత్మవిమర్శ చేసుకుంటాం**

**అంతర్గతంగా చర్చించుకుంటాం**

**రాష్ట్రంలో బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని తేలింది: కేటీఆర్**



**హైదరాబాద్, నవంబరు 14:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో.. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయం బయటపడిందని.. ఆర్ఎస్ (రేవంత్‌రెడ్డి, సంజయ్‌ను ఉద్దేశించి) బ్రదర్స్ సమీకరణ ఇక్కడ వర్కౌట్ అయినట్లు కనబడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలింగ్‌కు మూడు రోజుల ముందు బండి సంజయ్ చేసిన ప్రచారం.. బీఆర్ఎసపై వ్యతిరేక ప్రభావం చూపిందని పరోక్షంగా ప్రస్తావించారు. బీజేపీ మాత్రం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయిందన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎసదే గెలుపని సర్వే సంస్థలు మొదటినుంచీ చెప్పాయని, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ఆ పార్టీ ఏం చేసిందో.. అందరికీ తెలుసన్నారు. ఏదేమైనా ప్రజాతీర్పును గౌరవిస్తామని, ఉప ఎన్నిక ఫలితంపై ఆత్మవిమర్శ చేసుకుంటామని, పార్టీలో అంతర్గతంగా చర్చించుకొని వైఫల్యాలను గుర్తించి సరిచేసుకుంటామని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. తమ పార్టీ అధినేత కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారన్నారు. జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూసి కుంగిపోమని, ఏ మాత్రం నిరాశ చెందకుండా.. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకోసం పనిచేస్తూ.. ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ముందుకు వెళ్తామని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత.. జరిగిన ఈ ఉప ఎన్నిక ఫలితం ద్వారా బీఆర్ఎస్సే రాష్ట్రం లో ప్రత్యామ్నాయమని ప్రజలు తేల్చారని తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో జరిగినట్లే.. ఇక్కడా పార్టీ మారిన నేతలను అనర్హులుగా ప్రకటిస్తే.. ఉపఎన్నికలు వస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు.

# పత్తి పంట.. సీసీఐ తంటా

**కరీంనగర్ :** మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు చేపట్టి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాల్సిన సీసీఐ (కాటన కార్పొరేషన ఆఫ్ ఇండియా) ఆ కొనుగోళ్ల విషయంలో తిరకాసుపెడుతున్నది. ఎకరాకు ఎంత దిగుబడి వచ్చినా 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు మిగతా దిగబడిని ప్రైవేట్ వ్యాపారులకు మద్దతు ధర రాకున్నా అమ్ముకోవలసిన దుస్థితిని కలిగిస్తున్నది. మద్దతుధర పెద్దగా లాభసాటిగా లేకున్నా కనీస తోడ్పాటుగానైనా ఉంటుందని, సీసీఐ కొనుగోలు చేస్తుండడంతో ప్రైవేట్ వ్యాపారులు మరికొంత ఎక్కువ ధర చెల్లించి పత్తి కొనుగోలు చేస్తారని ఆశించిన రైతులకు ఈ సీజనలో నిరాశే మిగులుతున్నది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని జిన్నింగ్ మిల్లుల యజమానులు తేమ పేరిట కొంత ధర తగ్గిస్తూ రంగు మారిందని మరికొంత కోత విధిస్తూ కనీస మద్దతు ధర కంటే వేయి నుంచి రెండు వేల రూపాయల తక్కువ ధర చెల్లిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు.

### జిల్లాలో 50వేల ఎకరాల్లో పత్తి సాగు


జిల్లాలో ఈ ఖరీఫ్ సీజనలో రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసి ఆ మేరకు పత్తి కొనుగోళ్ల కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేశారు. జిల్లావ్యాప్తంగా 13 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 8 నుంచి 12శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాల్‌కు 8,110 రూపాయల కనీస మద్దతు ధర చెల్లించి సీసీఐ కొనుగోలు చేపట్టింది. ప్రతి సంవత్సరం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను అక్టోబరు మొదటి వారంలోనే ప్రారంభిస్తుంది. ఈసారి వర్షాల కారణంగా ఈ కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. అకాల వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం ఎక్కువ ఉందని కొనుగోళ్లు ఆలస్యంగా ప్రారంభించారు. అంతేకాకుండా తేమ ఎక్కువ ఉన్న పత్తి రంగు మారుతుందని భావించి కొనుగోళ్లు ముమ్మరం చేయలేదు. సీసీఐ ఎకరాకు ఒక్కో రైతు నుంచి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసేది. దీనితో సగటు దిగుబడి మొత్తం సీసీఐ కొనుగోలు చేసే నేపథ్యంలో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశముండేది. ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తొలి రోజుల్లో ఎకరాకు 12 క్వింటాళ్ల చొప్పున పత్తిని కొనుగోలు చేసినా ఇప్పుడు తాజాగా 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు సీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో రైతులు ఒక్కో ఎకరంలో పండిన పత్తి పంటను 3 నుంచి 5 క్వింటాళ్ళ మేరకు ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుల యజమానులకు తక్కువ ధరకు అమ్ముకోవలసి వస్తోంది. దీంతో రైతులు ఎకరంపై 6 నుంచి 10వేల రూపాయల మేరకు నష్టపోతున్నారు.

### తేమ శాతం రాక ఇబ్బందులు

కపాస్ కిసాన యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రైతులు తమ పత్తిని తీసుకొని కొనుగోలు చేసే జిన్నింగ్ మిల్లుకు తీసుకొని వెళ్తుండగా తేమశాతం ఎక్కువ ఉందని దానిని కొనడానికి అంగీకరించక పోవడంతో విధిలేక వారికే తక్కువ ధరకు అమ్ముకోవలసి వస్తున్నది. చాలా మంది రైతులు యాప్‌లో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం లేక ఇదంతా సమస్య ఏమిటని ప్రైవేట్‌లోనే అమ్ముకుని నష్టపోతున్నారు. వ్యవసాయాధికారుల నిర్లక్ష్యం మూలంగా సాగు చేసిన పత్తి విస్తీర్ణం తక్కువ నమోదు కావడంతో ఎక్కువ పంట కొనుగోలు చేయడానికి సీసీఐ అంగీకరించకపోవడంతో రైతులు జిన్నింగ్ మిల్లులకు అమ్ముకుని నష్టపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు 8,110 రూపాయలు ఉండగా ప్రైవేట్‌లో 5,500 నుంచి 6,000 రూపాయల వరకు మాత్రమే చెల్లిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుండగా జిన్నింగు మిల్లుల యజమానులు తమ సమస్యలు పరిష్కరించకపోతే సోమవారం నుంచి నిరవధికంగా పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తామని ప్రకటించారు.

# జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్ జెండా

- ఉప ఎన్నికలో హస్తం పార్టీ విజయభేరి - 24,729 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్
- నాడు మాగంటి హ్యాట్రిక్.. నేడు ఆయన భార్య ఓటమి - రాజధానిలో మరో సిటింగ్ స్థానాన్ని కోల్పోయిన బీఆర్ఎస్
- డిపాజిట్ దక్కించుకోని బీజేపీ.. దీపక్‌రెడ్డికి మళ్లీ చుక్కెదురు - 16 ఏళ్ల తర్వాత జూబ్లీహిల్స్ మళ్లీ 'హస్త'గతం
- నాడు కంటోన్మెంట్.. నేడు జూబ్లీహిల్స్.. జోష్‌లో కాంగ్రెస్



**హైదరాబాద్ సిటీ, నవంబరు 14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించింది! రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ఇక్కడ మూడు రంగుల జెండా ఎగిరింది! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖాతాలో మరో ఉప ఎన్నిక విజయం నమోదైంది! సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలి అనుకున్న బీఆర్ఎస్ ఆశలు గల్లంతై.. కాంగ్రెసకు కొత్త ఊపిరి వచ్చింది. ఇక్కడ హోరాహోరీ పోరు ఉంటుందన్న ఎగ్జిట్ పోల్స్, రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ ఏకపక్ష విజయం నమోదు చేసింది. ఆ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌కుమార్ యాదవ్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌పై 24 వేల పైచిలుకు ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. తమ కుటుంబం నుంచి ఒకరు శాసనసభలో అడుగు పెట్టాలన్న తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ఆకాంక్షను నెరవేర్చి గెలుపును బహుమతిగా ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సిటింగ్ స్థానాన్ని కోల్పోగా.. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి డిపాజిట్ కూడా దక్కలేదు. డిపాజిట్ దక్కించుకోవడానికి కావాల్సిన ఓట్లలోనూ సగం దూరంలోనే ఆయన నిలిచిపోయారు. నియోజకవర్గంలో 4.01 లక్షలకుపైగా ఓట్లు ఉండగా.. 1.94 లక్షలకుపైగా ఓట్లు (48.49 శాతం) పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థికి 98,988, బీఆర్ఎస్ అభ్యర్థికి 74,259 ఓట్లు వచ్చాయి. 17,061 ఓట్లతో బీజేపీ డిపాజిట్ దక్కించుకుంది. మిగిలిన అభ్యర్థులెవరికీ కనీసం 240 ఓట్లు కూడా దాటలేదు. నోటాకు 924 ఓట్లు పోలవడం విశేషం. ఈనెల 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగగా.. శుక్రవారం యూసుఫగూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. షేక్‌పేట డివిజన్‌కు సంబంధించిన ఓట్లు లెక్కించిన మొదటి రౌండ్‌లో కాంగ్రెసకు కేవలం 47 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చింది. ఈ రౌండ్‌లో నవీన్‌కు 8,911 ఓట్లు, సునీతకు 8,864 ఓట్లు వచ్చాయి. దీంతో, పోరు హోరాహోరీగా ఉంటుందని భావించారు. కానీ, రెండో రౌండ్ నుంచి హస్తం హవా కొనసాగింది. రెండో రౌండ్‌లో 2,948 ఓట్ల ఆధిక్యం రాగా.. అక్కడి నుంచి ఏడో రౌండ్ వరకూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం క్రమేణా పెరుగుతూ వచ్చింది. ఆ రౌండ్లో అత్యధికంగా 4000 ఓట్ల ఆధిక్యం వచ్చింది. చివరకు, హోం ఓటింగ్‌తో కలిపి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. విజేత నవీన్ యాదవ్‌కు రిటర్నింగ్ అధికారి సాయిరాం గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు. నిజానికి, జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఏర్పాటైన తొలిసారి, ఉమ్మడి రాష్ట్రంలో 2009లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా విష్ణువర్ధన్ రెడ్డి గెలుపొందారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున, 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగానూ మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడ కాంగ్రెస్ విజయం సాధించినట్లయింది.

### హోం ఓటింగ్‌లోనూ..

85 ఏళ్లు దాటిన వయోధికులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఇందులో భాగంగా 103 మందికి హోం ఓటింగ్ అవకాశం కల్పించింది. దరఖాస్తు చేసిన తర్వాత ఇద్దరు మరణించగా.. 101 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 5చెల్లుబాటు కాలేదు. మిగిలిన వాటిలో కాంగ్రెసకు 43, బీఆర్ఎసకు 25, బీజేపీకి 20 ఓట్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థులకు ఆరుగురు.. నోటాకు ఇద్దరు ఓటు వేశారు.

### గతానికి భిన్నంగా..

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గతానికి భిన్నంగా పుంజుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో షేక్‌పేట డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజారుద్దీన్‌కు 1,305 ఓట్ల ఆధిక్యం లభించింది. ఇతర ప్రాంతాల్లో కాంగ్రెస్ వెనకబడింది. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ 16,337 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కానీ ఉప ఎన్నికలో గతంలో బీఆర్ఎస్ ఆధిక్యం చూపిన ప్రాంతాలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు నిలిచాయి. బీఆర్ఎసకు అనుకూలంగా ఉందని ప్రచారం జరిగిన వెంగళ్‌రావునగర్, బోరబండ ప్రాంతాల్లోనూ అధికార పార్టీ హవా కొనసాగింది. చెరిసగం ఓట్లు పడే అవకాశముందని భావించిన రహ్మత్‌నగర్, యూసుఫగూడలోనూ కాంగ్రెస్ వైపు ఓటర్లు మొగ్గు చూపారు. ఎర్రగడ్డలో నూ అధికార పార్టీ ఆధిక్యం సాధించింది.

### ఎక్కువ టేబుళ్లు.. త్వరగా ఫలితాలు

ఓట్ల లెక్కింపు త్వరగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. 42 టేబుళ్లు ఏర్పాటు చేసి 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేశారు. ఒక్కో రౌండ్‌లో 42 పోలింగ్ బూత్‌ల ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు జరిగింది. ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం కాగా.. చివరి రౌండ్ మధ్యాహ్నం 12.30 గంటలకే పూర్తయ్యింది. తుది ఫలితాన్ని అధికారికంగా 2.25 గంటలకు ప్రకటించారు. లెక్కింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పర్యవేక్షించారు.

### కలిసొస్తున్న ఉప ఎన్నికలు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికలు కలిసొస్తున్నాయి. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ విజయ దుందుభి మోగించింది. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో రసవత్తరమైన పోరు జరగకపోయినా.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో హోరాహోరీగా ప్రచార పర్వం సాగింది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మునుగోడు, నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో ఏవిధంగా పోల్ మేనేజ్‌మెంట్ చేపట్టిందో.. అదే తరహా మేనేజ్‌మెంట్‌ను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్‌లో అనుసరించింది. ఆ పార్టీకి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బూత్‌ల వారీగా సరైన పట్టు లేకపోయినా.. అభివృద్ధి మంత్రాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపొందింది.

# బిహార్‌లో ఎన్డీయే ప్రభంజనం'

- మొత్తం 243 సీట్లకుగాను 202 చోట్ల గెలుపు - 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ.. జేడీయూకు 85
- మోదీ మ్యాజిక్.. ఫలించిన నితీశ్ అభివృద్ధి మంత్రం - నితీశ్‌కు మహిళలు, బీసీల మంగళ హారతులు
- కూటమి విజయంలో చిరాగ్ పాసవాన్ కీలక పాత్ర - ముస్లిం మెజారిటీ ప్రాంతాల్లోనూ బీజేపీ గెలుపు
- మహాగఠ్ బంధన్‌కు మహా గట్టి దెబ్బ.. 35 సీట్లకే పరిమితం - బిహారీలను ఇంకా వీడని 'జంగిల్ రాజ్' భయం
- 6 సీట్లకే కాంగ్రెస్ పరిమితం.. మజ్లిస్ ఖాతాలో 5 సీట్లు - సీఎంగా మరోసారి నితీశ్‌కుమారే!



**పాట్నా నవంబర్ 14 :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో డబుల్ ఇంజిన్ సర్కారు దుమ్మురేపింది. మోదీ, నితీశ్ కుమార్ జోడీ అద్భుతం చేసింది. ఎన్నికల్లో ఆరింట ఐదొంతుల సీట్లను సాధించి విజయ దుందుభి మోగించింది! రాష్ట్ర అసెంబ్లీలో 243 స్థానాలుంటే ఎన్డీయే 202 సీట్లలో ఘన విజయం సాధించింది. ఇక్కడ బీజేపీ ఏకంగా 88 శాతం స్ట్రైక్ రేట్‌ను సాధించింది! ఆ పార్టీ 101 సీట్లలో పోటీ చేసి ఏకంగా 89 స్థానాల్లో విజయం సాధిస్తే.. పవన్ కల్యాణ్ తరహాలోనే బిహార్లో చిరాగ్ పాసవాన్ ఫీనిక్స్ పక్షిలా ఎదిగి.. 68% స్ట్రైక్ రేట్‌ను సాధించారు! గత ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుకే పరిమితమైన ఆయన.. ఈసారి 28 సీట్లలో పోటీ చేసి 19 స్థానాల్లో తన పార్టీని గెలిపించారు. ఇక, సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ కూడా 101 సీట్లలో పోటీ చేసి 85 స్థానాల్లో గెలుపును సొంతం చేసుకుంది. ప్రధాని మోదీ చరిష్మా, సుశాసన్‌బాబుగా నితీశ్‌కుమార్‌కు ఉన్న పేరు, కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి అనే నినాదాలు కూటమికి ఘన విజయం కట్టబెట్టాయి. బిహార్లో కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి తుడిచిపెట్టుకుపోయింది! గత అసెంబ్లీ ఎన్నికల్లో 110 సీట్లు సాధించిన ఆ కూటమి ఈసారి అందులో మూడోవంతు(35)కే పరిమితమైంది! శకునం చెప్పే బల్లి కుడితిలో పడినట్లు.. మోదీ, జగన్, మమత, స్టాలిన్ తదితరులను గెలిపించానని చెప్పుకొన్న ప్రశాంత్ కిశోర్ వ్యూహాలు సొంత రాష్ట్రం బిహార్లో పని చేయలేదు! జన సురాజ్ పేరిట పార్టీ పెట్టి.. పాదయాత్ర చేసి.. ఎన్నికల బరిలోకి దిగిన ఆయనను బిహారీలు ఏమాత్రం పట్టించుకోలేదు! ఆయన పార్టీ అభ్యర్థులు సోదిలో కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శనం! వెరసి, అసెంబ్లీ ఎన్నికల్లో బిహారీలు ఎన్డీయేకు పట్టం కట్టారు. తేజస్వి ఇచ్చిన అలవిమాలిన హామీల కంటే నితీశ్ కుమార్ సుపరిపాలనకే ఓటేశారు. నిజానికి, కాంగ్రెస్, ఆర్జేడీ నేతృత్వంలోని మహా గఠ్ బంధన్ కూటమి ప్రధానంగా 'ముస్లిం-యాదవ్' ఓటు బ్యాంకును నమ్ముకుంది. వారి మద్దతుతో ఎన్నికలను గట్టెక్కవచ్చని భావించింది. కానీ, ముస్లిం, బీసీల ఓట్లు చీలిపోవడం ఆ పార్టీకి అశనిపాతమైంది. అదే సమయంలో, ఎన్డీయే మాత్రం మహిళలు, అత్యంత వెనకబడిన వర్గాలను ఆకర్షించింది. మహిళలకు ప్రత్యేకంగా పథకాలను అమలు చేయడమే కాదు.. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పేరిట దాదాపు 1.4 కోట్ల మందికి రూ.10 వేల చొప్పున పంపిణీ చేసింది. అంతేనా.. ఐదేళ్లుగా మద్యపాన నిషేధాన్ని సమర్థంగా అమలు చేస్తున్నారు. దాంతో, పోలింగ్ రోజు ఓటు వేయడానికి మహిళలు పోటెత్తారు. పురుషుల కంటే దాదాపు పది శాతం అదనంగా ఓటేశారు. ఎన్డీయే కూటమి విజయంలో ఇది కీలకంగా చెప్పవచ్చు. అలాగే, అత్యంత వెనుకబడిన వర్గాలు (ఈబీసీ), ఇతర వెనకబడిన వర్గాలు (ఓబీసీ) కూడా నితీశ్‌కే జైకొట్టారు. ఒకప్పుడు జంగిల్ రాజ్‌గా పిలిచే బిహార్‌కు రోడ్లు, పరిశ్రమలు తదితర మౌలిక సదుపాయాలు తీసుకొచ్చారు. ఇక, అగ్ర వర్ణాలను బీజేపీ ఆకర్షిస్తే.. దళితులను చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని ఎల్జేపీ ఆకర్షించింది. ఇలా కూటమిలోని వివిధ పార్టీలు దళితులు, అగ్ర వర్ణాలు, బీసీలు, మహిళలు తదితరులను ఆకర్షించడం ద్వారా ఎన్డీయే విజయ బావుటా ఎగరేసింది. ఎన్డీయే ఇప్పటికే హరియాణా, మహారాష్ట్ర, ఢిల్లీల్లో ఘన విజయాలు నమోదు చేసింది. ఇప్పుడు బిహార్లో గెలిచి బెంగాల్ దిశగా పయనిస్తోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడం వెనక చిరాగ్ పాసవాన్ కూడా కీలక పాత్ర పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒకే ఒక స్థానంలో గెలిచిన ఆయన పార్టీ ఈసారి ఏకంగా 28 స్థానాల్లో పోటీ చేసి 19 సీట్లలో విజయం సాధించింది. దళితులను ఎన్డీయే వైపు ఆకర్షించడంలో క్రియాశీల పాత్ర పోషించింది. ఎన్డీయే కూటమిలోని హెచ్ఏఎంఎస 5, ఆర్ఎల్ఎం 4 సాధించాయి. ఇక, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ఎజెండాగా ప్రజలకు సంబంధించిన అంశాన్ని ఎత్తుకోవడంలో ఘోరంగా విఫలమైంది. ఓటు చోరీ పేరిట హడావుడి చేసింది. ఓట్ అధికార యాత్ర పేరిట రాహుల్ గాంధీ విస్తృతంగా ప్రచారమూ చేశారు. రిజర్వేషన్లకు 50% పరిమితిని ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఆ పార్టీని ప్రజలు అస్సలు పట్టించుకోలేదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్ (6)కే పరిమితం కావడం గమనార్హం. 'సర్' ప్రభావిత నియోజకవర్గాల్లోనూ ఎన్డీయేనే విజయం సాధించడం ఇక్కడ విశేషం. ఇక, తేజస్వి అధికారంలోకి వస్తే మళ్లీ జంగిల్ రాజ్ వస్తుందని ప్రజలు భయపడ్డారు. ఆ భయం ఓట్ల రూపంలో సుస్పష్టంగా కనిపించింది. 34 సీట్లకే పరిమితమైన మహా గఠ్ బంధన్ కూటమిలో జేడీయూ 25, కాంగ్రెస్ 6, సీపీఐఎంఎల్ 2, సీపీఐ 1 స్థానంలో మాత్రమే గెలిచాయి. ఇక ఏ కూటమిలోనూ లేని ఎంఐఎం 5 సీట్లు, బీఎస్పీ, ఐఐపీ ఒక్కో సీటు సాధించాయి. ఇక, బిహార్ ఎన్నికల్లో గేమ్ చేంజర్‌గా చెప్పుకొన్న ప్రశాంత్ కిశోర్ పార్టీ జన సురాజ్ మొత్తం 243 స్థానాల్లోనూ బరిలోకి దిగింది. కనీసం ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. గెలవడం మాట అటుంచితే.. ఎన్నికల్లో ఆ పార్టీ అసలు ప్రభావమే చూపించలేకపోయింది. 'మాకు వస్తే పది లోపు సీట్లు వస్తాయి. లేకపోతే 150 పైన వస్తాయి' అని ప్రశాంత్ కిశోర్ ఎన్నికల ముందు చెప్పారు. కానీ, అరంగేట్రంతోనే ప్రజలు డకౌట్ చేసి పంపించారు. ఇక, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు సీట్లను గెలిచిన మజ్లిస్.. ఈ ఎన్నికల్లోనూ వాటిని నిలబెట్టుకుంది. ఏ కూటమిలోనూ చేరకుండా విడిగా 29 సీట్లలో పోటీ చేసిన ఎంఐఎం.. ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న సీమాంచల్‌లో ప్రభావం చూపింది. బిహార్ ఓటర్లకు, ప్రధాని మోదీకి, ఎన్డీయే నాయకులకు సీఎం నితీశ్ కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ విజయం అనంతరం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మాకు అఖండ మెజార్టీని అందించి మా ప్రభుత్వంపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఓటర్లందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ సమీక్ష

- డిసెంబర్ 9న 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- భవిష్యత్ పెట్టుబడులకు మార్గదర్శక పత్రం సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- శాఖలవారీగా ప్రజెంటేషన్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు



**(హైదరాబాద్, నవంబర్ 14)**
ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయ్యే నేపథ్యంలో డిసెంబర్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 సిద్ధతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశను నిర్ణయించే కీలక వేదికగా ఈ సమ్మిట్ నిలుస్తుందని సీఎం తెలిపారు. సమీక్ష సమావేశంలో పెట్టుబడులు, విధానాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు వంటి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.డిసెంబర్ 9న 'తెలంగాణ రైజింగ్%–%2047' పాలసీ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశం చేసే రోడ్‌మ్యాప్‌గా, అలాగే దేశ విదేశాల పెట్టుబడిదారులకు మార్గదర్శక పత్రంగా ఉపయోగపడేలా రూపొందిస్తున్నట్లు తెలిపారు. విధానాలు, రంగాల వారీగా వృద్ధి అవకాశాలు, పెట్టుబడి సౌకర్యాలు ఇందులో సమగ్రంగా పొందుపరుస్తున్నారని పేర్కొన్నారు. సమ్మిట్‌లో వివిధ శాఖలు ఇవ్వాల్సిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. ప్రతి శాఖ భవిష్యత్ లక్ష్యాలు, పెట్టుబడికి అనుకూల పరిస్థితులు, పరిశ్రమల విస్తరణ, సామాజిక ఆర్థిక ప్రయోజనాలను స్పష్టంగా ప్రజెంటేషన్లలో చూపించాలని సూచించారు. సమ్మిట్‌లో ప్రదర్శించబడే విజన్ రాష్ట్రాన్ని 2047 నాటికి ముందంజ రాష్ట్రంగా నిలబెట్టేందుకు దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.వివిధ దేశాల ప్రతినిధులకు ఆహ్వానాలు పంపడం, సదస్సు ఏర్పాట్లు, అంతర్జాతీయ కమ్యూనికేషన్, ప్రోటోకాల్ చర్యలపై కూడా సమీక్ష సమావేశంలో చర్చించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తయారుచేయాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహణ జరుగుతోందని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ద్వారా రాష్ట్రం తాను అనుసరిస్తున్న అభివృద్ధి మార్గాన్ని ప్రపంచానికి చూపించనుంది.

# విజ్ఞానదర్శిని వేడుకల్లో భట్టి విక్రమార్క

- నెహ్రూ దూరదృష్టితోనే దేశంలో ఐఐటీల పునాది
- హైదరాబాద్‌ను సైన్స్-టెక్ కేంద్రంగా చేసిన చారిత్రక నిర్ణయాల ప్రస్తావన
- రాష్ట్రంలో శాస్త్ర-సాంకేతిక అభివృద్ధికి కొత్త ప్రణాళికలు ప్రకటించిన భట్టి





**(హైదరాబాద్, నవంబర్ 14)**
హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో నిర్వహించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 80వ సైంటిఫిక్ టెంపర్‌మెంట్ సెలబ్రేషన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. దేశానికి శాస్త్రీయ దార్శనికతను అందించిన నెహ్రూ గారి సేవలను స్మరించుకోవడం ఈ తరహా కార్యక్రమాల ద్వారా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఐఐటీల స్థాపన నుంచి పంచవర్ష ప్రణాళికలు, శాస్త్ర%–%సాంకేతిక రంగాల అభివృద్ధి వరకు నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు భారత భవిష్యత్తును మలిచాయని గుర్తుచేశారు. హైదరాబాదును శాస్త్ర, సాంకేతిక, రక్షణ రంగాల కేంద్రంగా రూపొందించడంలో నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ చేసిన నిర్ణయాలు కీలక పాత్ర పోషించాయని భట్టి విక్రమార్క అన్నారు. ఈ నిర్ణయాల వలన ఉపగ్రహ పరిశోధనలు, రక్షణ ప్రయోగ శాలలు, ఆధునిక సాంకేతికతకు ద్వారాలు హైదరాబాద్‌లో తెరుచుకున్నాయని ఆయన వివరించారు. నేటి తెలంగాణ శాస్త్రీయ పురోగతికి ఇవే బలమైన పునాది అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని శాస్త్ర%–%సాంకేతిక రంగంలో ముందంజలో నిలపడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా భట్టి విక్రమార్క వివరించారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన, ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయడం, స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధి వంటి కార్యక్రమాలు రాష్ట్ర యువతకు గ్లోబల్ స్థాయిలో పోటీ చేసే సామర్థ్యాన్ని పెంచుతాయని అన్నారు. ఇవి భవిష్యత్ తరాలకు బలమైన విద్యా, నైపుణ్య పునాది కానున్నాయని తెలిపారు. ప్రపంచం వేగంగా మారుతోందని, టెక్నాలజీ రంగంలో జరిగే అభివృద్ధిని అనుసరించగలిగితేనే భవిష్యత్ తరాలు ముందంజలో నిలవగలవని భట్టి విక్రమార్క చెప్పారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ, ప్రపంచంతో పోటీ పడే తరాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఉత్తర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో ప్రజలు వణుకు - సిర్పూర్- యూ లో కనిష్ఠంగా 10.2 డిగ్రీలు
- హైదరాబాద్‌లో కూడా చలి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది - రాబోయే వారం రోజులు ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని అంచనా

**(హైదరాబాద్, నవంబర్ 14)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత ఒక్కసారిగా పెరగడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలి ప్రభావం మరింతగా కనిపిస్తోంది. కొమురం భీం%–%ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్%–%యూ ప్రాంతంలో కనిష్ఠంగా 10.2 డిగ్రీల సెల్సియస్ నమోదవ్వడం ఈ సీజన్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రతగా నిలిచింది. హైదరాబాద్ నగరంలో కూడా చలి ప్రభావం తగ్గలేదు. శేరిలింగంపల్లి హెచ్‌సీయూ ప్రాంతంలో 14.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఉదయం పొగమంచు, చలిగాలులు, మధ్యాహ్నం తక్కువ వేడి, సాయంత్రం నుంచి రాత్రివేళల్లో మరింత చలి పెరగడం వల్ల నగరవాసులు ఇబ్బంది పడుతున్నారు. సాధారణంగా నవంబర్ నెలలో కనిపించే ఉష్ణోగ్రతల కంటే ఈసారి 4 నుంచి 5 డిగ్రీల వరకు పడిపోవడంపై వాతావరణ కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం, రాబోయే వారం రోజులపాటు ఇదే తరహా చలి పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంది. ఈ నెలలో రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రతలు 13 నుండి 17 డిగ్రీల మధ్య ఉండొచ్చని సూచించారు. ఉత్తర తెలంగాణతో పాటు నల్గొండ, భద్రాచలం, రామగుండం, రంగారెడ్డి, యాదాద్రి%–%భువనగిరి, పటాన్‌చెరు, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో చలిగాలులు మరింత ప్రభావం చూపనున్నట్లు తెలిపారు.పగలు గరిష్ఠంగా 26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదు అయినప్పటికీ, ఉదయం%–%సాయంత్రం వేళల్లో మాత్రం ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో రాత్రివేళలు 16 డిగ్రీలకు దిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



# గుడ్ న్యూస్ చెప్పిన ఆర్‌బీఐ

## -ఇక మీదట వెండి మీదా బ్యాంక్స్ అప్పులిస్తాయి..

న్యూఢిల్లీ, నవంబర్14
డబ్బు అవసరమైనప్పుడు బెస్ట్ ఆప్షన్ గోల్డ్ లోన్. తక్కువ వడ్డీతో బ్యాంకుల నుంచి తక్షణ అవసరాలకోసం డబ్బు పొందే అవకాశం ఉంటుంది. మరి, బంగారం లేకపోతే, అయితే, ఇప్పుడు మీ దగ్గర వెండి వస్తువులు ఉన్నాసరే బ్యాంకులు ఇక మీదట లోన్స్ ఇస్తాయి. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక అద్భుతమైన అవకాశాన్ని ప్రజలకు కల్పిస్తోంది.మీ దగ్గరున్న వెండి ఆభరణాలు, వెండి నాణేలు, వెండి పెట్టుబడులు, సిల్వర్ బార్స్, సిల్వర్ కాయిన్స్ ఇలా, పలు రకాల వెండి వస్తువుల మీద కూడా ఇకపై బ్యాంకులు లోన్స్ ఇస్తాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనల ప్రకారం 2026 ఏప్రిల్ 1 నుంచి వెండి ఆభరణాలు, నాణేల మీద రుణాలు తీసుకోవచ్చు.ఆర్బీఐ కొత్త సంస్కరణ ప్రకారం వాణిజ్య బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీలు, సహకార బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు వంటి బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు వెండి మీద రుణాలు ఇవ్వబోతున్నాయి.

# రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన కిషన్ రెడ్డి

- తెలంగాణకు సంబంధించిన బొగ్గు రవాణా అంశాలపై చర్చ
- రైల్వే మౌలిక సదుపాయాల పురోగతిపై సమీక్ష
- రాష్ట్ర ప్రాజెక్టులకు వేగవంతమైన ఆమోదం కోరిన కిషన్ రెడ్డి

(న్యూఢిల్లీ, నవంబర్ 14)



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, నేడు న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే, సమాచార ప్రసార, ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. తెలంగాణకు సంబంధించిన కీలక రైల్వే ప్రాజెక్టులు, ముఖ్యంగా బొగ్గు రవాణా వ్యవస్థ బలోపేతం పై ఈ సమావేశంలో విస్తృత చర్చ సాగింది. తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగం, తర్మల్ ప్లాంట్ల కార్యకలాపాలకు బొగ్గు రవాణా కీలకమని, అందుకే రైల్వే రేకులు, లాజిస్టిక్స్ వసతులను విస్తరించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఖనిజ సంపదను వేగంగా తరలించేలా రైల్వే మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అంశాన్ని కూడా ప్రస్తావించారు. తెలంగాణలో జరుగుతున్న మరియు ప్రతిపాదిత రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఇద్దరు మంత్రులు సమీక్ష జరిపారు. నూతన రైల్వే మార్గాలు, డబుల్ లైన్ ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ పనులు, స్టేషన్ మోడరన ైజేషన్ వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడితే పరిశ్రమలు, వాణిజ్యం, ప్రజా సేవలకు పెద్ద ఎత్తున ఉపయోగం ఉంటుందని కిషన్ రెడ్డి వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన రైల్వే ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తవ్వాలని కోరుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంపై అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. రాబోయే రోజుల్లో తెలంగాణలో రైల్వే ఆధారిత మౌలిక వసతుల విస్తరణకు ఈ సమావేశం కీలకంగా మారనుంది.

# సంక్షేమమే కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తెచ్చింది

- బీసీ బిడ్డను ప్రజలు గెలిపించారు: మంత్రి కొండా సురేఖ
- బీఆర్ఎస్-బీజేపీ కుట్రలు విఫలమయ్యాయని ఆరోపణ
- రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ వవేవ్ ఉంటుందని నమ్మకం

**(హైదరాబాద్, నవంబర్ 14)**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీసీ వర్గాల యువ నాయకుడు నవీన్ యాదవ్‌కు ఘనవిజయాన్ని అందించాయని ఆమె తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేసిన రాజకీయ కుట్రలు పూర్తిగా విఫలమయ్యాయని తీవ్రంగా విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి–సంక్షేమాలను ఆధారంగా పెట్టుకుని స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఫలితంతో బీఆర్ఎస్ రాష్ట్రంలో ప్రాధాన్యం కోల్పోయిందని సురేఖ వ్యాఖ్యానించారు. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రానివ్వని ప్రజలు, ఈ ఉప ఎన్నికలో కూడా అదే సంకేతాన్ని స్పష్టంగా పంపారని ఆమె అన్నారు. షేక్‌పేట్–యూసుఫ్‌గూడలో కాంగ్రెస్‌కు వచ్చిన మెజార్టీ ఎంతో హర్షణీయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకం రోజురోజుకూ బలపడుతోంది అని ఆమె అభిప్రాయపడ్డారు. నవీన్ యాదవ్‌ను గెలిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాత్రింబవళ్లు కష్టపడ్డారని ఆమె ప్రశంసించారు. ముఖ్యంగా బూత్ స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు అన్ని శ్రేణుల సమన్వయమే ఈ భారీ మెజార్టీకి ప్రధాన కారణమని సురేఖ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో రాబోయే జీహెచ్ఎంసీ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ భారీ విజయం సాధిస్తుందని సురేఖ అంచనా వేశారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ త్రిబుల్ డిజిట్ దాటే సీట్లు గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీకి ఈ ఫలితాలు ప్రజలు ఇచ్చిన బలమైన హెచ్చరిక అని ఆమె వ్యాఖ్యానించారు. షేక్‌పేట్–యూసుఫ్‌గూడలో వచ్చిన మెజార్టీపై ఆమె మరోమారు ఆనందం వ్యక్తం చేశారు.

### కేపీహెచ్‌బీ లో దృష్టి మళ్లింపు

# దొంగతనం కేసు ఛేదన

- నిందితుడిని పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు
- రూ.10 లక్షల విలువైన ఆస్తిలో 5.32 లక్షలు రికవరీ

**(హైదరాబాద్, నవంబర్ 14)**



సైబరాబాద్‌లోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దృష్టి మళ్లింపు కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. క్రైమ్ నంబర్ 1481/2025కి సంబంధించిన ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, మొత్తం రూ.10 లక్షలలో రూ.5.32 లక్షల విలువైన ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఘటనలో ఉపయోగించిన ఆటో వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేశారు. డిసిపి సురేష్ కుమార్ ఐపీఎస్ పర్యవేక్షణలో, ఏసీపీ ఈ. రవికిరణ్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ ఎస్. రాజశేఖర్ రెడ్డి, డీఐ కె.ఎస్. రవి, డీఎస్‌ఐ అబ్దుల్ సమద్ సూచనలతో కేపీహెచ్‌బీ క్రైమ్ టీమ్ సుదీర్ఘంగా పని చేసి నిందితుడిని గుర్తించి పట్టుకున్నారు. కేసు విచారణలో కీలక ఆధారాలను సేకరించి, ఆస్తి రికవరీ చేయడంలో బృందం ప్రతిభ కనబర్చింది.ఈ ఆపరేషన్‌లో పోలీస్ కానిస్టేబుళ్లు రాంచందర్, సురేష్, రఘురామ్ కీలకపాత్ర పోషించారు. నిందితుడి కదలికలు, మొబైల్ టవర్ ట్రేసింగ్, స్థానిక ఆధారాల సేకరణ ద్వారా కేసు వేగంగా ఛేదించగలిగారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వారందరికీ అభినందనలు తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా నగదు రవాణా, వ్యాపార లావాదేవీల సమయంలో దృష్టి మళ్లించే పద్ధతులకు గురికావద్దని పోలీసులు సూచించారు.

# బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!



బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచ ిడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీ నం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేక పోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించు కోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరిం చిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమ యంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఎ ఛత్రం కింద అయితినే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుమత రాజీకాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయన్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఎలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకున్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణపాఠం కావాలి.

## బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిశోర్

**వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం**

**ఖాతా కూడా తెరవడం కష్టమే**



**పాట్నా,నవంబర్14:** పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్ తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపె ట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధా న్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా అనుమా నంగానే ఉంది. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యిం ది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపో వడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకు గాను 150 స్థానాలు గెలువాల న్నది తమ టా÷–గ్గ÷ట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణి స్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్టు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.

## బీహార్ ఫలితాలు మోడీ పనితీరుకు నిదర్శనం

**కూటమి నేతల సమిష్టి విజయం సాధించాయి**

**బిజెపి మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు**

**న్యూఢిల్లీ,నవంబర్14:** బిహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో బీజేపీ, జేడీయూ కలిసి 202 స్థానాల్లో పోటీ చేసిందని వివరించారు. బిహార్ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం దక్కడం కూటమి నేతల పనితీరుకు నిదర్శనమని ఉద్ఘాటించారు. బిహార్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందని నొక్కిచెప్పారు. శుక్రవార ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు నిదర్శనంగా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు ప్రజలు ఓటేశారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం నినాదం కాదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే విధంగా బిహార్ ప్రజలు ఓటేశారని చెప్పుకొచ్చారు. బిహార్ ఎన్నికలు కులాల సమీకరణ కాదని స్పష్టం చేశారు. తెలుగు రాష్టాల్ల్లో కూడా కులాల సమీకరణ ఉందని వివరించారు. బిహార్ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు పనిచేస్తాయని, ఈ విజయం అభివృద్ధికి దక్కిన పట్టమని ఉద్ఘాటించారు. ఇది అద్భుతమైన విజయమని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రచారం, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని చెప్పుకొచ్చారు జీవీఎల్ నరసింహారావు. 2000 సంవత్సరంలో ఆర్‌జేడీకి మెజార్టీ సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో పురుషులు ఆర్‌జేడీకి అధికంగా ఓట్లు వేశారని.. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అధికంగా ఓటు వేశారని తెలిపారు. మహిళా శక్తి అనేది అభివృద్ధికి, మంచి పాలనకు ఓటు వేశారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామా ప్రజల చెవుల్లో పడలేదని విమర్శించారు. ఓట్ల చోరీని ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఒక స్థానిక ఎన్నిక అని చెప్పుకొచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఆ పార్టీకి పరిస్థితులు అనుకూలిస్తాయనేది ఒక ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలిచిన రాబోయే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిహార్‌లో కాంగ్రెస్ కిందికి దిగజారిపోయిందని జీవీఎల్ నరసింహారావు విమర్శలు చేశారు.

## బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

**వరుస పరాజయాలు మూకట్టుకున్న పార్టీ**

**బీహార్‌లో ఓట్ చోరీ పేరుతో నానాయాగీ చేసిన రాహుల్**

**ఫలితాల వెల్లడితో రాహుల్ ..ఎకడ అంటూ నెటిజన్ల ప్రశ్న**



**న్యూఢిల్లీ,నవంబర్14:** బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజంగానే ఇది ఓ రకంగా ఓటర్లను అవామనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ఎస్‌ఐఆర్ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆర్జేడీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. అక్కడ ఎన్డీయే కూటమి అంచనాలకు మించి దూసుకెళ్లింది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 స్థానాలను దాటి 190 స్థానాల్లో ముందంజలో ఉంది. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 48 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు ఎక్కుపెట్టారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ..?' అంటూ ప్రశ్నిస్తున్నారు. 'ఓట్ చోరీ అంటూ తిరిగిన రాహుల్.. ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'రాహుల్ ఎక్కడికి వెళ్లారు.. తేజస్విని పూర్తిగా ముంచేసి సెలవుపై వెళ్లినట్లున్నారు. బీహార్ సీఎం మళ్లీ నితీశే' అంటూ రాహుల్‌ని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా ఫలితాల ప్రకారం బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 47 స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నుంచి సీఎం అభ్యర్థిగా ఉన్న తేజస్వీ యాదవ్ కూడా తాజా ఫలితాల్లో వెనుకంజలో ఉండటం ఆ పార్టీకి గట్టి షాకే అని చెప్పాలి. ఈ ఎన్నికల్లో తేజస్వీ నేతృత్వంలోని ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ 61 స్థానాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.




## అది మాత్రం సస్పెన్స్

జయాపజయాలను పట్టించుకోకుండా సినిమాలు చేసుకుంటూ పోతుంటారు మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. ఇటీవలే 'కిష్కింధపురి' రూపం లో విజయాన్ని కూడా తన ఖాతాలో వేసుకున్నారామె. వచ్చే ఫిబ్రవరికి అనుపమకు 30ఏళ్లు నిండుతాయి. ఈ విషయంపై ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావిస్తూ.. పెళ్లి గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు అనుపమ. 'పెళ్లి చేసుకుంటాను. కానీ దానికి టైమ్ ఉంది. చేసుకుంటే మాత్రం కచ్చితంగా లవ్‌మ్యారేజే చేసుకుంటా. అది కూడా ఇంట్లోవాళ్లను ఒప్పించి చేసుకుంటా.' అని చెప్పారు అనుపమ. ఇంతకీ ప్రేమలో ఉన్నట్టా? లేనట్టా? అనడిగితే.. 'అది మాత్రం సస్పెన్స్..' అని సింపుల్‌గా సమాధానమిచ్చారు అనుపమ పరమేశ్వరన్. ప్రేమ వివాహం చేసుకుంటానని చెప్పడం ద్వారా ఇప్పటికే తను ప్రేమలో ఉన్నట్టు చెప్పకనే చెప్పిందంటూ కొందరు నెటిజన్లు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. ఈ ఒక్క ఏడాది ఇప్పటివరకూ అన్ని భాషలూ కలిపి అనుపమ నటించిన ఆరు సినిమాలు విడుదలయ్యాయి. హీరోయిన్లలో ఇది నిజంగా రికార్డ్.

## ప్రేమికుల రోజున ఉస్తాద్?



ఇటీవలే 'ఓజీ'తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టారు అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్. దీంతో ఆయన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్‌కల్యాణ్‌కు 'గబ్బర్‌సింగ్' వంటి సూపర్‌హిట్ చిత్రాన్ని అందించిన దర్శకుడు హరీష్‌శంకర్ రూపొందిస్తున్న చిత్రమిది కావడంతో.. మళ్లీ అదే మ్యాజిక్ పునరావృతం అవుతుందని అభిమానులు ధీమాగా ఉన్నారు. ఈ సినిమాలో తన షూటింగ్ పోర్షన్‌ను కంప్లీట్ చేశారు పవన్‌కల్యాణ్. ప్రస్తుతం ఇతర తారాగణంపై హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ప్రచారంలోకి వచ్చింది. వాలెంటైన్స్ డేను పురస్కరించుకొని వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారని అంటున్నారు. అయితే ఈ విషయంలో చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో పవన్‌కల్యాణ్ పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. శ్రీలీల, రాశీఖన్నా, పార్థీబన్, కె.ఎస్.రవికుమార్, ఎల్.బి.శ్రీరామ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, ఆర్ట్: ఆనంద్‌సాయి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, రచన-దర్శకత్వం: హరీష్‌శంకర్ ఎస్.

## ఇంతకు మించిన వార్త లేదా?

అగ్ర కథానాయిక తాప్సీ తన వైవాహిక జీవితం గురించి ఇప్పటివరకు ఎక్కడా



మాట్లాడలేదు. గతకొంతకాలంగా మీడియాకు కాస్త దూరంగా ఉంటూ సినిమాల మీదనే దృష్టి పెడుతున్నదీ భామ. 2023లో డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. విరామ సమయాల్లో తన అత్తామామలను కలిసేందుకు డెన్మార్క్ వెళ్లివస్తుంటుంది తాప్సీ. ఈ నేపథ్యంలో ఆమె డెన్మార్క్‌కు మకాం మార్చిందని, కేవలం షూటింగ్ సమయాల్లోనే ముంబయికి వస్తున్నదని కొన్ని ఆంగ్ల పత్రికల్లో కథనాలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది తాప్సీ. తాను డెన్మార్క్‌కు షిఫ్ట్ అయినట్లు ఓ ఆంగ్లపత్రిక రాసిన వార్తను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ సెటైరికల్‌గా రియాక్ట్ అయింది. 'ఈ పత్రిక వారికి ఇంతకు మించిన సెన్సేషనల్ వార్త దొరకలేదు కావొచ్చు. ఏదైనా వార్త రాసేముందు కొంచెం పరిశోధన చేయండి. మీకో విషయం చెప్పాలి%ౕ% ముంబయిలోని ఈ చల్లటి వాతావరణంలో దోశ తింటూ నేను ఈ వార్తను చదువుతున్నా' అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేసింది. ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో గాంధారి, ఓ లడ్‌కీ హై కహాన్ చిత్రాల్లో నటిస్తున్నది.

## ప్రేక్షకులకు గుర్తుండిపోవాలి..

'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ముంబయి బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. ఆ సినిమాలో తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది. ఇటీవల 'కింగ్‌డమ్' సినిమాతో తెలుగువారికి మరింత దగ్గరైంది. ఈ చిన్నది నటించిన రెండు చిత్రాలు ఈ నెలలోనే విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. 'ఆంధ్ర కింగ్ తాలూకా'లో రామ్‌తో, 'కాంత' చిత్రంలో దుల్కర్ సల్మాన్‌తో జతకట్టింది. ఇలా వరుస ఆఫర్లతో బిజీగా మారిపోయిన ఈ హాట్ బ్యూటీ పంచుకున్న కబుర్లు ఇవి.. చిన్నప్పటి నుంచే కళల పట్ల అభిమానం ఉండేది. అందుకే ముంబయి యూనివర్సిటీ నుంచి పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో డిగ్రీ చేశాను. చదువుతో పాటు నటన, డ్యాన్స్‌లోనూ రాణించడానికి ప్రత్యేక కోర్సులు తీసుకున్నా. అవి నటనలో నైపుణ్యం పొందడానికి ఎంతగానో దోహదం చేశాయి. స్కూల్ డేస్ నుంచే డ్యాన్స్ అంటే ఆసక్తి ఉండేది. కల్చరల్ ఈవెంట్స్‌లో పోటీ చేసేదాన్ని. నాటకానుభవం కూడా ఉంది. స్టేజ్ ముందు కూర్చోవడం కన్నా స్టేజ్ మీద నటించడాన్నే ఇష్టపడేదాన్ని. దాంతో నటన నా జీవితంలో భాగంగా మారింది. ఆ ఆసక్తితోనే సినిమాల్లో అడుగుపెట్టా. క్లాసిక్ బాలీవుడ్ సినిమాలు చూడటం బాగా అలవాటు. ఒక సినిమా ప్రేక్షకులను మెప్పించడం చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది. కథ-కథనం ఆసక్తికరంగా సాగిపోవాలి. నటీనటులు ప్రాణం పెట్టాలి. ఇలా అన్నీ సమపాళ్లలో కుదిరినప్పుడే సినిమా ప్రేక్షకులను రంజింపజేస్తుంది. వీటిలో దేని ప్రత్యేకత దానిదే! ఏ పని చేసినా మీ పట్ల, మీ అభిరుచి పట్ల నిజాయతీగా ఉండాలి. పరిశ్రమ సవాలుగా ఉండవచ్చు, కానీ పట్టుదల, అంకితభావం కీలకం. ఆర్టిస్టుగా నేర్చుకుంటూ ఎదగాలి. రిస్క్ తీసుకోవడానికి భయపడొద్దు. కలల్ని వదులుకోకుండా నమ్మకంతో ప్రయత్నిస్తే తప్పకుండా అనుకున్నది సాధిస్తారు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no :9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

## ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది కేంద్రం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

తొవ్వ, కేసముద్రం,నవంబర్ 14:మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు సెంటర్ నందు దన్నసరి పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. బ్రాండెడ్ ఔషధాలకు సమానంగా జనరిక్ ఔషధాలు పనిచేస్తాయన్నారు. తక్కువ ధరలో ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ప్రభుత్వ సంస్థల సహకారంతో ఈ కేంద్రాలు నడుస్తున్నాయని కనీస ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో మెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్,చిలువేరు సమ్మయ్య గౌడ్,భానోత్ వెంకన్న,గోపాల మల్లారెడ్డి,గండి శ్రీనివాస్,ఎమ్మార్వో వివేక్,ఎంపీడీవో క్రాంతి కుమారి,వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు,వెంకన్న, డైరెక్టర్లు,జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నవీన్ యాదవ్ గెలుపు పట్ల గంధంపల్లి కాంగ్రెస్ పార్టీ సంబరాలు.

బయ్యారం,తొవ్వ,నవంబర్ 14: జూబ్లీహిల్స్ నియోజకవర్గనికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల కొత్తపేట- గంధంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విశ్వసిస్తూ ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నామని తెలియజేస్తున్నటువంటి సందర్భంలో రాబోయే ఎన్నికల్లో ఏ ఎన్నిక వచ్చిన అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంధంపల్లి సెంటర్లో బాణాసంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి సురేష్, సీతారామరెడ్డి,కారుభూతుల రామ్మూర్తి,చల్లా సురేష్,అవినేని వెంకటేశ్వరరావు,పుల్లూరి బాలరాజు, దానసరి భద్రయ్య,బోడ సాయి, పెనుగొండ పుల్లయ్య,బానోతు రాజు, గుర్రం అన్నపూర్ణ,బుర్ర దుర్గారావు, మాచర్ల ఉపేందర్,వెంకన్న,రామ్ శెట్టి వెంకటయ్య,భూక్య బాలకృష్ణ స్వామి, భూక్య శ్రీను, గంగావతో రామ్ తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపేట-పల్లెపహాడ్ కు నూతన రోడ్డు వేసి సమస్య పరిష్కరించాలి

సిపిఎం

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 14: గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసేందుకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ కుటుంబ సర్వే రామన్నపేట మండలంలో కొమ్మాయిగూడెం, మునిపంపుల, దుబ్బాక గ్రామాల్లో రెండవ రోజు కొనసాగింది. సిపిఎం నాయకత్వం ఇంటింటికి వెళ్లి కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్న వృద్దులు,వికలాంగులు,వితంతులు, వృత్తిదారులు పింఛన్ అందక ఇబ్బంది పడుతున్నారు. గీత, చేనేత కార్మికుల మాదిరిగా 50సం. నిండిన గౌరెలకాపారులకు పింఛన్ అందించాలని అన్నారు. గ్రామంలో గత 20సం. క్రితం వేసిన బోర్లు అడగంటి సరిగ్గా పోయకపోవడంతో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అనేక సార్లు విన్నవించినా ప్రభుత్వ యంత్రాంగం స్పందించడంలేదన్నారు. ప్రజా సమస్యల సాధన కోసం జరిగే సిపిఎం ఆందోళనలో ప్రజలు భాగస్వామ్యం కావాలాన్నారు.



### అద్వానంగా మారిన రోడ్లు అవస్థలు పడుతున్న ప్రజలు.

మునిపంపుల, దుబ్బాక గ్రామంలో సర్వేలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్ మాట్లాడుతూ రామన్నపేట-పల్లెపహాడ్ ప్రధాన రోడ్డు పూర్తిగా ద్వాంసమై పెద్ద పెద్ద గుంతలుగా మారి ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయాన్నారు. ప్రతి నిత్యం వడ్ల లారీలు, పాఠశాల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నడపాలంటే కత్తిమీద సాములా మారిందని అనేక సార్లు పాలకులకు, ఆర్%డ%బి అధికారులకు విన్నవించినా వారిలో చలనం లేదు ఇలాంటి చర్యలు లేవు అని వాపోయారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి శ్రమదానాలు చేస్తూ గుంతలు పూడుస్తున్నారు. వెంటనే నూతన రోడ్డు నిర్మాణం చేసి ప్రజల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమతు, బావండ్లపల్లి బాలరాజు, మేడి గణేష్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు గుండాల ప్రసాద్, శానగొండ వెంకటేశ్వర్లు,డివై ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రామచంద్రం, పుట్టల ఉదయ్ కుమార్,ఎర్ర రవీందర్,గుండాల నరేష్, అశ్విని, పూజ, గుండాల అనిల్ కుమార్, గట్టు మహేష్, కొమ్ము నరేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో విజయోత్సవాలు

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 14: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్ మాట్లాడుతూ ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ప్రజాస్వామ్య విలువలు, అభివృద్ధి పట్ల కట్టుబాటుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఇది మరొక గొప్ప విజయపథం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, మొహమ్మద్ నాజర్, బొడ్డు సాలయ్య, అయ్యడపు నర్సిరెడ్డి, మొహమ్మద్ అక్రం, మొహమ్మద్ కరీం, ఆముద లక్ష్మన్, గురుకు శివ, కోట సుధాకర్, బషీరుద్దవుల, కునురు కృష్ణ, మొహమ్మద్ రిజ్వాన్, నోముల ప్రవీణ్, లెంకల ప్రవీణ్, గొలుసుల ప్రసాద్, మేకల మల్లయ్య, రాపోలు ఉపేందర్, సింగరాజు యశ్వంత్, మొహమ్మద్ అజర్, కందుల శివ, బిక్షం, లవణం సాయి, గంగపురం శంకర్, చిప్పలపల్లి రామచంద్రం, పల్లపు రవి, కక్కిరేని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 14 : స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని ఆధునిక భారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాజర్, వనం చంద్రశేఖర్, గుత్తా నర్సి రెడ్డి, బొడ్డు సాలయ్య, సాల్వేరు లింగం, మొహమ్మద్ అక్రం, గురుకు శివ, అప్పం లక్ష్మినర్సు, కోట సుధాకర్, రాపోలు రాజశేఖర్, లేంకల ప్రవీణ్, మొహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ కరీం, పల్లపు రవి, కక్కిరేని రవీందర్, పాపయ్య, గోవింద్ రెడ్డి, బైరబోయిన శోభ తదితరులు పాల్గొన్నారు.



## డోన్ బోస్కో హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 14: రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు .కరెస్పాండెంట్ పీజీవి చిట్టిబాబు మాట్లాడుతూ చిన్నారులు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని అన్నారు. ప్రతి చిన్నారి కల సహకారం కావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి జనార్దన్ రావు, స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్, నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్ ,హీన, విజయలక్ష్మి, హిరన్మయి, మత్స్యగిరి, సుజాత, శ్రీకాంత్ ,జోజప్ప, సునీత, వెంకట్ కాంబ్లే, మహాలక్ష్మి, సుమ ,జువేరియా, మాధవి, విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని ,రేష్మ , అజీనా, సౌమ్య, వెంకన్న, లింగస్వామి, శ్రీరామ్, నర్సయ్య,లక్ష్మీ , సబిత , అండాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి బీనవంబర్ 14: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం రోజు జవహర్ లాల్ నెహ్రూ జయంతి చిత్రపటానికి పూలమాలాలంకరణ చేసి ప్రధ సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ నెలా నిర్వహించే పేరెంట్స్ టీచర్ మీంటింగ్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సందర్భంగా తమ పిల్లల అభివృద్ధిని, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి పేరెంట్స్ అబ్బురపడ్డారు. చిన్నారులు ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొని చదువు విలువ చెప్పే సమాజ చైతన్య స్కిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులతో పాటు ఉపాధ్యాయులూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, పాఠశాల చైర్మెన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



# మాల మృతులకు అండగా ఉంటాం

## జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్చార్జి చిట్టమల్ల సమ్మయ్య రావిరాలలో మండలి వెంకటమ్మ కు నివాళులు

**తొవ్వ,నెల్లికుదురు, నవంబర్ 14:**



ఇటీవలేఅకాల మృతి చెందిన మాల కులస్తులకుటుంబాలకు అండగా జాతీయ మాల మహానాడు ఏప్పటికీ అండగా ఉంటుందని జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్చార్జి చిట్టమల్ల సమ్మయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రావిరాలలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు మండలి గోపయ్య సతిమణి వెంకటరమ్మ దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబాన్ని జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ తో కలిసి పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని బరోసా కల్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య నేతలతో కలిసి మాట్లాడుతూ..వెంకటరమ్మ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,కమ్యూనిస్టు నాయకుడు గోపయ్య అడుగుజాడల్లో మెదిలి కుటుంబ వ్యవస్థ నిర్మాణంలో తన పాత్ర పోషించిందని ఆమె సేవలను కొనియాడారు.ఆమె మరణం మాల మహానాడు సంఘానికి ఎంతో తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,జెఎంఎం మండల అధ్యక్షులు కారేం ప్రశాంత్,గ్రామ అధ్యక్షులు అరే ఐల్లయ్య సంఘం సభ్యులు,సతీష్,సూర్యప్రసాద్, సందీప్,హరీష్,కర్ణాకర్,గణేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కుటీరం గృహప్రవేశం

**తొవ్వ, నర్సింహులపేట, నవంబర్. 14:**



మండల కేంద్రంలో ని ఆలయం సమీపంలో దాతల సహకారంతో నిర్మించుకున్న శ్రీ హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి క్షేత్రం కుటీరంలో శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమం మండల కేంద్రం లోని శివాలయం ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య స్థానిక ఎస్సై మాలోత్ సురేష్- కావ్య దంపతులు, శాశ్వత దాతలు ఎనగండ్ల జెన్నయ్య - రాములమ్మ, ఎనగండ్ల కృష్ణా రెడ్డి- మమత దంపతులు, బొల్లం మోహన్ రావు, ఆలయ మాజీ ఛైర్మన్ బొల్లం రమేష్ బాబు, అయ్యప్ప కుటీరం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలు పొంగించి గృహ ప్రవేశం నిర్వహించారు. అత్యంత ప్రవిత్రమైన ఆవుకు పూజలు నిర్వహించి గృహంలో కి తీసుకెళ్ళారు. అనంతరం పలు పూజలు చేశారు. ఇట్టి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన జూనియర్ అసిస్టెంట్ నకిరకంటి యాకయ్య శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప కుటీరం లో ఈ సంవత్సరం మాలాధారణ వేసే అయ్యప్ప స్వాములకు బిక్ష కోసం రూ. 18 వేల రూపాయలు కుటీరానికి అందించారు....ఈ కార్యక్రమంలో అయ్యప్ప కుటీరం కమిటీ సభ్యులు మొగులగాని యాదగిరి, ఎరనాగి రమేష్, కల్లెడ రమేష్, కల్లెడ మధు, మంచాల వేణు, ఎర్ర నర్సయ్య, చెల్లిమెల గణేష్, పట్వారి ప్రేమ్ కుమార్, పలువురు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.



బయ్యారం,తొవ్వ,నవంబర్ 14.

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు ఎక్కడ జరిగినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలవడం పట్ల మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన కొనసాగించి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారన్నారు. రైతులకు రుణమాఫీ,నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.సంక్షేమ పథకాల అమలను చూసి రేవంత్ రెడ్డి పరిపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం అన్నారు.ఉప ఎన్నికల్లో తనదైన శైలిలో ప్రచారం నిర్వహించి భారీ మెజారిటీ రావడానికి కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,రాసామల్ల నాగేశ్వరావు,వెంకటపతి,చెరుకుపల్లి నర్సయ్య,మంగీలాల్,వీరబోయిన సంపత్,తిరుమల సుధాకర్ రెడ్డి,పోతుగంటి సుమన్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఐఎంఏ అధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్,



## డాక్టర్లపై అకారణ దాడులు అరికడ్తా

తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 14,:

మహబూబాబాద్ జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ బానోత్ జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక సజువుగా సాగేందుకు పర్యవేక్షకుడిగా డాక్టర్ ప్రమోద్ రెడ్డి నిర్వహించారు. కార్యదర్శిగా డాక్టర్ సందీప్ దేవ్, కోశాధికారిగా డాక్టర్ ఏ అర్జున్, డాక్టర్ సూర్య కుమారి మహిళా ప్రతినిధిగా ఎన్నిక అయినట్లు ఎన్నికల పరిశీలకులు డాక్టర్ ప్రమోద్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు.

### ఐఎంఏ నూతన అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్

తొవ్వ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఇటీవల ఆస్పత్రులపై జరుగుతున్న దాడులను ప్రధాన అంశముగా భావించి భవిష్యత్తులో అలాంటి దాడులు జరగకుండా ఉండేందుకు కృషి చేస్తానని తెలిపారు. అర్ధరాత్రి పూట వచ్చే పేషెంట్లను డాక్టర్లు సాయి శక్తుల పేషెంట్ కు న్యాయం చేసేందుకే (బ్రతికించేందుకు) కృషి చేస్తారని అన్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం తోటే పేషంటు చనిపోయారని పేషెంట్ తరపు బంధువులు అంటుంటారని అలాంటి ఊత పదాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పేషెంట్లను జాయిన్ (అడ్మిట్) చేసుకొని వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

# డిజిటల్ బోధనతో విద్యార్థుల్లో అవగాహన పెంపొందుతుంది

**మండల విద్యాశాఖ అధికారి ఏ. రాందాస్ నాయక్** తొవ్వ,నెల్లికుదురు, నవంబర్ 14

డిజిటల్ బోధనతో విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై అవగాహన పెంపొందుతుందని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు మండల కేంద్రంలోని నెల్లికుదురు ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ను శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రొజెక్టర్ ను అందుబాటులోకి తెచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు .ఈ ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు విద్యార్థుల్లో విషయ జ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు వినూత్న పద్ధతులను ఉపయోగించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం జీ పుష్పనీల, పి ఉపేందర్, పి.సంధ్య, ఉమారాణి, ఉషరాణి, తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున స్కూల్ ఆవరణలో ఘనంగా బాల దినోత్సవం

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధిబీ నవంబర్ 14:

రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నకిరేకంటి రేఖ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి మాటలను ఉటంకిస్తూ దేశ భవిష్యత్తు యువతపైన ఆధారపడి ఉందన్నారు.విద్యార్థులు తరగతి గదిలో ప్రశ్నించడంతో పాటు జ్ఞాన సముపార్జన పొందడం ఉత్సాహంతో సామర్థ్యాన్ని పెంపొంచుకోవడం ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.బాల్యంలో సృజనాత్మకత పెంపొందించుకోనెలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్,వ్యాస రచన,డ్రాయింగ్,డాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి బహుమతులు అందజేస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ స్వప్న,సంధ్య,ఎండీ.అక్రమ్ విజయశ్రీ,లత,రాము తదితరులు పాల్గొన్నారు




# రైతుల అభివృద్ధిలో సహకార సంఘాలు కీలకం

## పిఎసిఎస్ ఛైర్మన్ పోనుగోటి దేవేందర్ రావు

**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్14**



రైతుల అభివృద్ధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలకంఅని ఎర్రబెల్లి గూడెం ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం చైర్మన్ పొనుగోటి దేవేందర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రబెల్లి గూడెంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలికా రుణాలు అందజేస్తూ వ్యవసాయానికి ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా సకాలంలో ఎరువులును అందిస్తూ జిల్లాలోనే అగ్రస్థానంలో నిలుస్తుంది అన్నారు. ఖరీఫ్ రబీ లో పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు చేస్తున్నామన్నారు. సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు కొయ్యేడి వెంకటేశ్వర్లు గౌడ్, జేర్రిపోతుల వెంకటయ్య, బాలు నాయక్, సీఈవో పులి సుభాష్, సిబ్బంది బాదావత్ రవి నాయక్, మహేష్, రైతులు తదితరులున్నారు.

# "నందవరం చెరువు" కట్ట మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎమ్మెల్యేకు రైతుల వినతి.

**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 14**



మండలంలోని మునిగల వీడు గ్రామంలోని నందవరం చెరువు ఇటీవల కురిసిన మెంతా తుఫాన్ కారణంగా చెరువు కట్ట పూర్తిగా దెబ్బతిని అక్కడక్కడ బుంగలు పడి నీరు వృధాగా పోతుందని దానిని తాత్కాలికంగా మరమత్తు చేయించుకున్నప్పటికీ శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజుతో కలిసి రైతులు బైసా ఉప్పలయ్య, బైసా లింగయ్య, బండా ఉపేందర్, తోపాటు మరి కొంతమంది రైతులు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం చెరువు కింది రైతులకు బావులు బోర్లు లేవని, కేవలం చెరువు నీటి ఆధారంగానే పంటలు పండించుకుంటున్నామని, చెరువుకు బుంగలు పడి నీరు వృధాగా పోవడంతో పంటలు పండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా చెరువుకు గ్రామం నుంచి రావడానికి ఉన్న రహదారి 500 మీటర్ల మేర పూర్తిగా దెబ్బతిందని వెంటనే తాత్కాలిక మరమ్మతుల కింద కట్ట మరమ్మత్తోపాటు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను వారు కోరారు. దీంతో ఆయన సంబంధిత శాఖ అధికారులు చెరువును సందర్శించి మరమ్మతుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో రైతులు ఎండి యాకూబ్, ఎండి సైదులు, జి మధు, వీరమల్లు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులే టీచర్లు అయిన వేళ

## ZPHS దండు మైలారం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 14**

నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవంను పురస్కరించుకొని TNR ZPHS దండుమైలారంలో పాఠశాలలో PTM నిర్వహించడంతో పాటు, ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవంను కూడ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు అందరు టీచర్లై వివిధ సబ్జెక్టులను బోధించడంతోపాటు, మరికొందరు PET PD టీచర్లుగా మారి విద్యార్థులను ఆటలాడించడం, యోగాసనాలు వేయించడం జరిగింది. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలను పాఠశాల విద్యార్థులు ఈరోజు టీచర్లైన విద్యార్థులు, పాఠశాల టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు చూసి ఆనందించడం జరిగింది. ఈనాటి స్వయం పరిపాలన దినోత్సవం లో .విగ్నేష్ ప్రధానోపాధ్యాయులుగా, . భావన DEO మరియు R అశ్విని కలెక్టర్గా పాత్రలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ పాఠశాల టీచర్లు శ్రీనివాస్, శ్రీదేవి, నివేదిత, సులోచన, రామకృష్ణ, లింగమయ్య, వెంకటరమణ, పూజారి రమేశ, సుజాత, సుమలత, పుణ్యవతి, రామేశ్వరి, అనిత, విజయ, సురేష్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న గరికపాటి మోహన్ రావు.



**నర్సంపేట, నవంబర్ 14, తొవ్వ న్యూస్:**

నర్సంపేట పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త చెదలవాడ ముకుందరావు దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించివారికుటుంబసభ్యులనుపరామర్శించిన మాజీ రాజ్య సభ సభ్యులు, జాతీయనాయకులు శ్రీ గరికపాటి మోహన్ రావు, మరియు జిల్లాప్రధానకార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .వారి వెంట మాజీ ప్రజా ప్రతినిధులు,జిల్లా కౌన్సిల్ మెంబర్,మండలాలఅధ్యక్షులు,ప్రధానకార్యదర్శులు,ఉపాధ్యక్షులు,సీనియర్నాయకులు,ముఖ్యనాయకులు,వివిధమోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ......

## -జడ్పీహెచ్ఎస్ ,చింతపల్లి ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్....



తొవ్వ ,కురవి , నవంబర్ 14: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరోల్ మండలం ,జడ్పీహెచ్ఎస్, చింతపల్లి లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు జెడ్.పి.హెచ్.ఎస్ చింతపల్లి ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం పాఠశాలలోని పిల్లలందరూ ఉపాధ్యాయులుగా మారి తరగతులను బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోఉపాధ్యాయులుగా డి. మమత, డీఈఓ గా బి .విక్రం, పీడీగా బి .అరవింద్, సీఆర్పి గా బి .సింధు, అటెండర్ గా యం.అరవింద్, డిఈఓ పి ఎ గా జి. శ్రీరామ్, ఉపాధ్యాయులుగా వినయ్, ఉమా, ఉష, వర్షిని ,భార్గవి, మేఘన ,అక్షిత ,రాజేశ్వరి, అజయ్, దీప్తిక ,వెన్నెల వెంకటేష్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, వజ్ర కుమారి , జయసుధ, నాగరాణి, జ్యోతి, అబ్దుల్ సత్తార్, ప్రదీప్ కుమార్, మాధవరావు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆర్చరి జూనియర్స్ సీనియర్స్ ఎంపిక



**తొవ్వ ,భద్రాద్రి కొత్తగూడెం , నవంబర్ 16:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆర్చరి జూనియర్స్ సీనియర్స్ ఎంపిక నిర్వహించినట్లు జిల్లా స్థాయి గిరిజన ఆర్చరీ సెలెక్షన్ ను డిప్యూటీ డైరెక్టర్ టి దబ్బ్యూ అశోక్ తెలిపారు శుక్రవారం కిన్నెరసాని మోడల్ ట్రైబల్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ అశోక్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావుఅర్చరి అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య, ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్



యుగంధర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ టి దబ్బ్యూ అశోక్ మాట్లాడుతూ.. మన్యంలో మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థుల కోసం జిల్లాలో బాలురకు బాలికలకు స్పోర్ట్స్ స్కూల్స్ ఉన్నాయని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు అందులో విలువిద్యలో రాణించుటకు మంచి శిక్షణ ఇస్తున్నారని అన్నారు. జిల్లాలోని గిరిజన విద్యార్థులకు విలువిద్యలో రాణించుటకు కృషి చేయాలని ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్ ఏఎస్ఓ వెంకట్ నారాయణ, హెచ్ ఎం బి శంకర్ నాగేశ్వరరావు రాంబాబు పిడి బాలసుబ్రమణ్యం, అంజయ్య ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ దే గెలుపు

## డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో నవీన్ యాదవ్ గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 14

రాష్ట్రంలో ఎన్నికలు ఏవి జరిగినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల దే గెలుపు అని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలవడం పట్ల మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన కొనసాగించి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారన్నారు. రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్, వంటి ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సంక్షేమ పథకాల అమలను చూసి, రేవంత్ రెడ్డి పరిపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం అన్నారు. ఉప ఎన్నికల్లో తనదైన శైలిలో ప్రచారం నిర్వహించి మెజారిటీ రావడానికి కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, మండల నాయకులు వెన్నం క్రాంతి రెడ్డి, బొల్లులింగమూర్తి యాదవ్, గంకిడి ఎల్లారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోతు శ్రీను నాయక్, గుగులోతు రాజు నాయక్, కిషన్ నాయక్, సురేష్ నాయక్, రాంజీ, రవి, కళ్యాణ్ నాయక్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అయిన షాపును పరిశీలించి ,ఆర్థిక సాయం అందించిన రాణా ప్రతాప్ రెడ్డి .



**నర్సంపేట, నవంబర్ 14, తొవ్వ న్యూస్:**

నర్సంపేట పట్టణంలోని జయశ్రీ టాకీస్ సమీపంలో రెండు రోజుల క్రితం రాత్రి ఒంటి గంటకు శివరామ క్లాత్ స్టోర్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి షాపు మొత్తం దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడడంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రమాద సంఘటనలో షాపులోని దుస్తులు, విలువైన వస్తువులు దగ్ధం కావడంతో 80 లక్షల రూపాయల మేర నష్టం సంభవించినట్లు షాప్ యజమాని బొప్పరాతి రాజు తెలపడంతో విషయం తెలుసుకొని శివరామ క్లాత్ స్టోర్ ని పరిశీలించి,వారికి ఆర్థిక సాయం అందించి,మీకు ఎలాంటి సాయం కావాలన్నా మేమున్నామంటూ భరోసా ఇచ్చిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .వారి వెంట నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్,నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, పాదిళ్ల రామచందర్,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభ్యుదయానికి సమాజ వికాసాని గ్రంథాలయాలే మూల స్తంభాలు

## లెనిన్ వత్సల్ టొప్పో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)



తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 14:

మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ,ఈరోజు గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్, ఎస్ ,ఆర్, రంగనాథన్, చాచా నెహ్రూ, చిత్రపటాలకు పూలమాలవేసి "జ్యోతి ప్రజ్వలన " చేసి అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశ అభ్యుదయానికి, సమాజ వికాసానికి గ్రంథాలయాలే మూల స్తంభాలు అని అన్నారు. గతానికి వర్తమానానికి వారధి గ్రంథాలయాలని, నాటి తాళపత్ర గ్రంథాల నుంచి నేటి వెబ్ సోర్సెస్ వరకు ఎన్నో మార్పుల ద్వారా ప్రజలకు విజ్ఞానం అందిస్తున్నాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు వెళ్ళటం అలవాటు చేసుకుంటే దాని ప్రభావం వారి మేధస్సు పై తప్పక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కం గుండం విశ్వేశ్వరయ్య వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ షేక్ జానీ. సీనియర్ పాఠకుడు టీ వీ రామ నరసయ్య, గ్రంథాలయ సిబ్బంది జి విజేందర్. సిహెచ్ రవి రుద్రారపు వీరేందర్. ఎం విజయ్. బొడ్డుపల్లి భూలక్ష్మి. బి యాదమ్మ. ఎం నరేష్. గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు భూములు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది,

### నూరు వసంతాల పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు,

### పోరాటాలతోనే కష్టజీవుల సమస్యలు పరిష్కారం,

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి,

తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 14,




నూరు వసంతాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ తోటే పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర ఉన్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి తో కలిసి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పోరాటాలు లేకపోతే కమ్యూనిస్టులు లేరని ఆయన అన్నారు. భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రజలకు ఎంతో చేరువయ్యిందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ తనదైన శైలిలో పాత్ర పోషించి పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు పంచి ఇచ్చిన ఘనత ఉన్నదని అన్నారు. సిపిఐ పోరాటాలతో బ్యాంకులు జాతీయకరణ బూసిలింగ్ యాక్ట్, కార్మిక హక్కులు, యువకులకు ఉపాధి అవకాశాల కోసం పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీ అన్నారు.

### శతాబ్ది ఉత్సవాల ముగింపు కి స్వాగతం పలుకుదాం,

### జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి,

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 21న కురవి కి వచ్చే బస్సు జాతను జయప్రదం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. పేద ప్రజలకు యువకులకు రైతులకు కార్మికులకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటూ వచ్చిందని ఇక ముందు కూడా ప్రజలు అలాగే ఆదరించి ఆ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీలో ఎర్రజెండా రెపరెపలాడే విధంగా ప్రజలు ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండల కన్విర్ తురక రమేష్, దంతాలపల్లి మండల కన్వీనర్ పోలేపాక వెంకన్న, కురవి మండలసహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య కురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్, సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, దొంతురామ్మూర్తి, బొల్లం ఉప్పలయ్య రామగోని రవి, బస్వ కొమరయ్య, బొల్లు వెంకన్న, సాయి, తదితరులు పాల్గొన్నారు,

## రైతులు ఎవ్వరూ దళారులను నమ్మవద్దు.

### 48 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు.

### రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

### అన్నదాతలను ఆదుకోవడమే ధ్యేయం.

కసముద్రం,నవంబర్ 14,తొవ్వ:కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామం, ధన్నసరి గ్రామాల్లో పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ప్రారంభించారు మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రకియను పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు గౌరవ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించమని ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి 5వ సారి కొనుగోల్లు జరుపుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్లో కూడా రైతులకు సమస్య రానీయమని చెప్పారు.ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. రైతులు కూడా వడ్లను ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేట్టు చూడాలని కోరారు. వడ్లను అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. కేవలం కొనుగోలు కేంద్రాలలో వడ్లను అమ్మి ట్రక్ షీట్లు పొంది రైతులు ఇండ్లలో ఉండచ్చని, రైస్ మిల్లులకు తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ,మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్,చిలువేరు సమ్మయ్య గౌడ్,భానోత్ వెంకన్న,కొండ సురేష్, ముదిగిరి సాంబయ్య,ఎమ్మార్వో, వివేక్,ఎంపీడీవో క్రాంతి కుమారి,వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, వెంకన్న, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### టెన్త్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన గర్దాసు విక్రమ్

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 14



రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎస్ ఎస్ సి బోర్డ్ ఎగ్జామ్ ఫీజు మొత్తాన్ని ఇంద్రపాల నగరం యువ నాయకులు గర్దాసు విక్రం శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా చెల్లించారు. గర్దాసు విక్రం చేస్తున్న సేవలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గార్ల లో రైలు ఢీకొని వ్యక్తి మృతి


తొవ్వ గార్ల నవంబర్ 14బీ

రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గార్ల మండలంలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గార్ల మండలం దంపకం బజార్ కు చెందిన రెడ్డి మల్ల నరసయ్య అనే వ్యక్తి 65 ఉదయం తెల్లవారుజామున గుర్తుతెలియని రైలు డీ కొనడంతో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆర్పిఎఫ్, జి ఆర్ పి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.



**జూబ్లీ ఎన్నికల విజయం వేళా స్థానిక ఎన్నికలకు సిద్ధం కానున్న అధికార పార్టీ**

**పాత రిజర్వేషన్ లే ప్రామాణికం'... అటకెక్కనున్న బిసి రిజర్వేషన్ .రేపటి సంచికలో**



### బాలల దినోత్సవంలో విద్యార్థులే గురువులై పాఠాలు బోధన.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 14.

మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు గురువుల బాధ్యత నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటివిద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయులుగా తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు వివిధ హొదాలలో డిఈఓ గా అన్వర్,ఎంఈఓ రోహిత్,హెచ్.ఎంగా లోకేష్ లు అత్యుత్తమ ప్రదర్శన చేశారు.జి.రాకేష్,ఆర్.అజయ్,ఎస్.దర్శన్ లు తెలుగు,హిందీ,ఇంగ్లీష్,గణితం,ఫిజికల్ సైన్స్,బయోసైన్స్,సోషల్,పిఈటి,ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. పి.లక్ష్మణ్, టి.సందీప్,బి.సంతోష్ సిహెచ్.వెంకట కుమార్, ఎ.సాయికుమార్,ఎం.పవన్, పి.దావీద్,జె.హరిచరణ్ లకు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.దేవేంద్రాచారి మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసంలో మార్పు వస్తుందని చెప్పారు.దేశానికి వెన్నెముక రైతు అయితే సమాజానికి వెన్నెముక ఉపాధ్యాయుడు అని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణల



బయ్యారం,తోవ్వ,నవంబర్ 14:

భారత విప్లవద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులో నవంబర్19న జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్,బాలాజీపేట గ్రామంలో నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర మురళి,బెల్లం సమ్మక్క, నందగిరి సత్యం,మాలోతు రాంజీ, అజ్మీరా భీముడు,బండి నరేష్, ఉప్పరపల్లి మల్లేశం,కసినాబోయిన లింగయ్య,తోకల వెంకన్న,గుడి బోయిన రమేష్,కొత్త రాందాస్,ఎర్రమల్ల పెద్ద వెంకన్న,కుష్ని వెంకన్న, దేశపోయిన వెంకటనారాయణ, ఈడబోయిన వీరభద్రం,సూరబోయన లక్ష్మీనారాయణ,బొడ్డు శీను, పసునూటి మురళి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బాలల దినోత్సవం - విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ: నీలం దుర్గేష్ ముదిరాజ్

కేసముద్రం,నవంబర్ 14,:




తొవ్వ:పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నీలం దుర్గేష్ ముదిరాజ్ పాల్గొని పాఠశాల విద్యార్థులందరికీ టై , బెల్ట్,టీషర్ట్ లు ప్రధానంచేశారు.ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త నీలం దుర్గేష్ యాదవ్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకొని వృద్ధి లోకి రావాలని కోరినారు. ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్ మాట్లాడుతూ... పండిట్ జవహర్లాల్ నెహ్రూ విశిష్టతను పరిపాలన దక్షతను విద్యార్థులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, ఎండి సలీమా, లింగమూర్తి,నాగమణి, శ్రీనివాస్, రోజా రాణి, రమేష్, శిరీష, సుధాకర్, పద్మ, సుజాత, ఉమా శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు పంపిణి

తొవ్వ, నర్సింహులపేట, నవంబర్. 14:




నర్సింహులపేట మండలం లోని పడమటి గూడెం గ్రామానికి చెందిన నాగిరెడ్డి సునీల్ రెడ్డి మౌనిక దంపతులు వారి కుమార్తె నిత్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ప్రైమరీ స్కూల్ పిల్లలకి 45 బ్యాగులు మరియు రెండు అంగన్వాడి పిల్లలకి 30 బ్యాగులు పండ్లు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఇంతకుముందు కూడా ఎన్నో రకాలుగా స్కూలుకు డొనేషన్ రూపంలో ఇవ్వడం జరిగింది స్కూల్లో పిల్లలు కింద కూర్చుంటున్నారని చూసి మిత్రుల సహకారంతో 50 వేలతో 25 బెంచీలు తయారుచేసి ఇవ్వడం జరిగింది అలాగే అంగన్వాడీ శిథిలావస్థలో ఉంటే 20000 ఖర్చు చేసి పెయింట్స్ వేయించడం జరిగింది బండలు వేయించడం జరిగింది కరెంట్ ఫిటింగ్ లైట్స్ ఫ్యాన్స్ చేయించడం జరిగింది అలాగే స్కూల్లో స్టేజ్ నిర్మాణానికిస్టేజ్ సునీల్ రెడ్డి మరియు వారి తమ్ముడు సురేష్ రెడ్డి 30 వేల రూపాయలు కూడా ఇవ్వడం జరిగింది వారు ఇలాగే ముందు ముందు కూడా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆశిద్దాం

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**తొవ్వ, నర్సింహులపేట, నవంబర్. 14**



బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోశుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు . దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చాలా చక్కగా పాఠాలు బోధించారు. పాఠశాల హెడ్మిస్ట్రెస్ గా సిహెచ్ సంఘవి, ఎంఈఓ గా జి జస్వంత్, డి ఈ ఓ గా ఎం రామ్ చరణ్, ఆర్జెడిగా బి అశోక్ మరియు కలెక్టర్గా బి సందీప్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రామ్మోహన్ రావు తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

# పాలకుర్తి నేతలు ఇంచార్జ్ లు గా వున్నా డివిజన్ లో కాంగ్రెస్ కు భారీ మెజార్టీ

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి గార్ల ప్రచార హోరును ప్రశంసించిన మంత్రులు..

**తొవ్వ , ప్రతినిధి , నవంబర్ 14:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంతో రాష్ట్రం అంతటా సంబరాలు జోరందుకున్నాయి. జూబ్లీహిల్స్ గడ్డ సీఎం రేవంత్ రెడ్డి గారి అడ్డ అని, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కార్యకర్తలు అంబరాన్నంటిన ఆనందోత్సవాలు నిర్వహించారు..ఈ సందర్భంగా బోరబండ డివిజన్ ఇంచార్జ్,



పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, యూసఫ్‌గూడా డివిజన్ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలను రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, అలాగే కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రత్యేకంగా అభినందించారు..గత 25 రోజులపాటు అత్యవసర పరిస్థితులు తప్ప పాలకుర్తి నియోజకవర్గానికి రాకుండా, పార్టీ పిలుపు మేరకు ఇద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పూర్తిస్థాయిలో పనిచేశారని పేర్కొన్నారు.ఒకరు బోరబండ డివిజన్, మరొకరు యూసఫ్‌గూడా డివిజన్లో ప్రజలను నేరుగా సంప్రదిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం తమదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించారని వారు అన్నారు..ఎమ్మెల్యే దృఢసంకల్పం, కృషి, ప్రజలతో నేరుగా మమేకం కావడం నవీన్ యాదవ్ విజయంలో కీలకపాత్ర పోషించగలిగారని మంత్రులు అభినందించారు. ఈ విజయంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం మరింత బలపడిందని వారు పేర్కొన్నారు..జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని, విజయోత్సవాలను ఘనంగా జరిపారు..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన పార్టీ నాయకులు




తొవ్వ,గార్ల నవంబర్ 14బీ

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గార్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు.అనంతరం కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకున్నారు.ఈకార్యక్రమంలో గార్ల మండల సీనియర్ నాయకులు రావూరి వెంకటరామయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, మండల నాయకులు హథిరామ్ నాయక్,మీరా పఠాన్, షైక్ యాకూబ్ పాషా, షైక్ అఫ్జల్, పాలేరు వెంకటేశ్వర్లు, రిత్విక్, భరత్ , మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్

యాదాద్రి జిల్లా :భువనగిరి: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 14:




విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని , ఉద్యోగ ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి నైపుణ్యం పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్ ,ట్రైనింగ్ లెర్నర్ కిట్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదిత వోకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్" మరియు బీ ఓ ఎస్ సీ హెచ్ స్కిల్ ఇండియా బ్రిడ్జ్ సెంటర్- బెంగళూరు వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణా కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ప్రభుత్వ/ ప్రైవేటు ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథి గా విచ్చేసిన సీ ఎస్ సీ యాదాద్రి భువనగిరి జిల్లా మేనేజర్ బుగ్గ. శ్రీధర్ మాట్లాడుతూ ఉదిత వోకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సెంటర్ లో కంప్యూటర్స్, రిటైల్, సాఫ్ట్ స్కిల్స్ ,కమ్యూనికేషన్, జాబ్ స్కిల్స్ , టైలరింగ్ అండ్ మగ్గం మరియు నర్సింగ్ కోర్సులతో సహా పలు రకాల కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. సంస్థ డైరెక్టర్ రమణ వాసు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ పరిసర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు మరియు మహిళలకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తామని అన్నారు. అలాగే శిక్షణ పొందాలనుకునే వారు ఉదిత వోకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బ్రిడ్జి ట్రైనింగ్ సెంటర్ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో "ఉదిత స్వచ్ఛంద సంస్థ" అధ్యక్షురాలు శ్రీమతి పాశం.అలివేలు జనార్దన్, సంస్థ డైరెక్టర్స్ చేగూరి.యాదయ్య, రమణ వాసు , ట్రైనింగ్ టీచర్స్ పి.విజయ, నవీన్ మరియు ట్రేనింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మొద్దు..మోసపోవద్దు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలోడోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

**తొవ్వ, నర్సింహులపేట,నవంబర్14**



దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్మొద్దని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. శు క్రవారం మండలంలోని వంతడపల స్టేజి, ముంగిమడుగు, రామన్నగూడెం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలని,కష్టపడి ప్రభుత్వం రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరతో పాటు గోనె సంచులను అందుబాటులో ఉంచిందన్నారు. వీటితో పాటు సన్నాళ్లకు కూడా రూ.500 ల బోనస్ అందిస్తుందన్నారు. చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు,ఎంపీడీవో అంజలి,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జినుకల రమేష్,నర్సింహులపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ,రామన్నగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి మహబూబా ఖాన్,ముంగిమడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు,వంతడపల గ్రామ శాఖ అధ్యక్షుడు కమటం వెంకన్న,సీసీ రమ, మండల సమైక్య అధ్యక్షురాలు కడుదుల జ్యోతి, అలువాల యాకన్న,నరేష్,విజయ్, రేణుక,సుజాత,శోభ,అలివేలు,విజయ తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న పోన్...గంటలో బాధితునికి అప్పగించిన నర్సింహులపేట పోలీసులు

## నర్సింహులపేట ఎస్ఐ సురేష్,కానిస్టేబుల్ లక్ష్మణ్ కు అభినందనలు

**తొవ్వ, నర్సింహులపేట,నవంబర్14.**

ఆటోలో ప్రయాణిస్తూ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను ఛేదించి గంటలో బాధితునికి అప్పజెప్పారు నర్సింహులపేట పోలీసులు. శుక్రవారం మండలంలోని ముంగిమడుగు గ్రామానికి చెందిన డప్పుకాటి అదాం నర్సింహులపేట నుండి ముంగిమడుగుకు వెళ్తుండగా దారిలో తన రూ.15వేల విలువగల వివో ఫోన్ ను పోగొట్టుకున్నాడు.వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశాడు.ఎస్ఐ సురేష్ సూచన మేరకు కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్ ఐసిఆర్ యాప్ ద్వారా ట్రాక్ చేసి ఫోన్ ను కనుగొన్నాడు.స్వాధీనం చేసుకున్న ఫోన్ ను బాధితునికి అప్పగించగా రికవరీకి కృషి చేసిన పోలీసులకు మండల ప్రజలు అభినందిస్తున్నారు.

# విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు:

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.



తొవ్వ ,ప్రతినిధి .నవంబర్ 14:

విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేశారు .శుక్రవారం.విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు కీచక బుద్ధి బయటపడింది. మహబూబాబాద్ పట్టణం కంకరబోర్డులో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోషల్ టీచర్ గా పనిచేస్తున్న ఇనుగుర్తి రవి అనే ఉపాధ్యాయుడు గత పదిరోజులుగా విద్యార్థినీల తో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని. ఇన్నాళ్లు ఎవరికి చెప్పాలో తెలియక ఈ రోజు బాధితురాలి తల్లితో చెప్పగా పూర్తి వివరాలు తెలుసుకొగా ఇనుగుర్తి రవి అనే ఉపాధ్యాయుడు అనేకమంది విద్యార్థినీల పట్ల ఇలాగే అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని చెప్పగా బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై ఉపాధ్యాయుడైన ఇనుగుర్తి రవి పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ కట్ల మహేందర్ రెడ్డితెలియజేశారు

# ఎంజేపీ గురుకులంలో ఘనంగా బాలల దినోత్సవం



**పఠాన్ చెరు, నవంబర్ 14**

పటాన్ చెరు చిన్న కంజర్ల ఉన్న బీసీ గురుకుల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల ఐనోల్ అల్లాదుర్గ్ ప్రిన్సిపాల్ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యార్థుల ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు, వ్యాసరచన నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతి, చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా పస్రా వద్ద మూడు రోజుల కింద అరెస్ట్ చేసిన ఆజాద్ అశోక్ లను వెంటనే కోర్టులో హాజరుపరచాలి.

తొవ్వ ,డెస్క్ , నవంబర్ 15:

కొయ్యడ సాంబయ్య ఎలియాస్ ఆజాద్ భద్రాద్రి కొత్తగూడెం మావోయిస్టు పార్టీ కార్యదర్శిని ,మరియు గోదావరిఖని చెందిన సికాస ఆర్గనైజర్ ఆజాద్ లను ములుగు జిల్లా పసరా వద్ద మూడు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని . ఇంతవరకు కోర్టు ముందు వారిని ప్రవేశ పెట్టలేదు. వారిని చిత్రహింసలు గురి చేస్తున్నారని తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కార్యదర్శి ఎన్ నారాయణరావు.అన్నారు వెంటనే వారి ఇరువురినికోర్ట్ కు హాజరు పరచాలని డిమాండ్ చేశారు

# అమృత్ పథకం లో 90 కోట్ల నిధులు ఎక్కడ ....


## మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో మంచి నీటి పైపు లైన్స్ మార్చారా ...

**నిధులు వేరే పనులకు దారి మళ్లించారా .... అమృత్ నిధులపై ప్రజల్లో చర్చ**

**తొవ్వ ,డెస్క్ హైదరాబాద్ ,నవంబర్ 14:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్) పథకం, పట్టణాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద, ప్రతి ఇంటికి కుళాయి నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ కనెక్షన్ అందించడం, అలాగే పార్కులు మరియు పచ్చదనంతో కూడిన బహిరంగ ప్రదేశాలను అభివృద్ధి చేయడం వంటివి ఉంటాయి. ఈ పథకంలో భాగంగా, పట్టణాల అవసరాలను తీర్చడానికి మాస్టర్ ప్లాన్‌లు రూపొందించి, రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్, మురుగునీటి నిర్వహణ వంటి పనులను చేపడతారు. కానీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కి వచ్చిన అమృత్ పథకం 90 కోట్ల నిధులు దారి మళ్లించారని గుసగుసలు వినిపిస్తున్నాయి , అయితే ఈ పథకం నిధులు కేటాయించిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే నిధుల పై సమీక్ష నిర్వహించి మానుకోట పురపాలక పరిధిలో ప్రతి వార్డులో పైపు లైన్ నిర్మాణం చ్చేపడ్తామని తాత్కాలికంగా మిషన్ భగీరథ కు తో కనెక్ట్ ఉన్నవాటిని మారుస్తామని పత్రిక ముఖంగా చెప్పారు కానీ నేడు ఆపనులు జరుగలేదని నిధులు మాత్రం మున్సిపల్ శాఖలో వేరే పనులకు మళ్లించారని గుసగుసలు వినిపిస్తున్నాయి వెంటనే కేంద్రం అమృత్ పథకం పై విచారణ జరిపించాలని మున్సిపల్ ప్రజలు అంటున్నారు

# ఆదివాసీ గిరిజన తేగల ఆరాధ్యుడు బిర్సా ముండా



**ప్రత్యేక కథనం**

.. ఆదివాసీ గిరిజన తేగల ఆరాధ్యుడు భారతీయ గిరిజన తెగల చైతన్యం కోసం పోరాడి నాడు బ్రిటీషర్ల అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధుడు బిర్సా ముండా జయంతి నేడు. తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన బిర్సా చిన్నవయసులోనే కన్నుమూసినా, పది కాలాల పాటు ప్రజలు గిరిజనులు గుర్తు పెట్టుకునేలా బ్రిటీషర్లతో పోరాటం సాగించాడు. ఆనాటి బ్రిటీష్ దాష్టీకాల్ని ఎండగట్టాడు. ఆదివాసీలను సమీకరించి, వారిని చైతన్యవంతులను చేశాడు. ఆదివాసీల సమూహాన్ని ఏర్పాటు చేసి, అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా నేటికీ బిర్సా ముండా పేరు అజరామరం . అటవీ ప్రాంతంలోని గిరిజనుల భూముల హక్కులను పరిరక్షించే చట్టాలను ప్రవేశ పెట్టాలంటూ బిర్సా ముండా పోరాటం సాగించాడు. కేవలం 25 ఏళ్లు మాత్రమే జీవించిన ఈ ఆదివాసీ యోధుడు గిరిజన నాయకునిగా, స్వాతంత్ర సమర యోధునిగా గుర్తింపు పొందాడు. బీహార్, జార?ండ్ చుట్టు పక్కల నివసించిన ఈయన జాతీయఉద్యమంపై ఎనలేని ప్రభావం చూపాడు. బిర్సా ముండా పుట్టిన రోజున 2000లో ఆయనకు తగిన గౌరవాన్ని అందజేస్తూ కేంద్ర ప్రభుత్వం జార?ండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. 1875, నవంబర్ 15న జన్మించిన బిర్సా ముండా 1900 జూన్ 9న ఈ లోకం నుంచి నిష్క్రమించాడు. క్రైస్తవ మతాన్ని స్వీకరించినప్పటికీ బిర్సాముండా 1886 నుండి 1890 వరకూ మిషనరీకి, ఆంగ్లేయుల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాడు. గిరిజనులకు తగిన శిక్షణ ఇచ్చి, వారిని బ్రిటీషర్లపై పోరాడే యోధులుగా తీర్చిదిద్దాడు. 1900, మార్చి 3న బిర్సా ముండా జామ్ కోపాయ్ అడవిలో నిద్రిస్తున్న సమయంలో బ్రిటీష్ సైనికులు అతనిని అరెస్ట్ చేశారు. బిర్సాముండాను జైలులో పెట్టిన కొద్ది రోజులకే కన్నుమూశాడు.

## స్వతంత్ర భారతావనిలో బిర్సా స్ఫూర్తి

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర లో ఒక ప్రముఖ వ్యక్తిగా బిర్సా నిలిచిపోయాడు. తన గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటాన్ని భారత ప్రభు త్వం ఏర్పాటు చేసింది. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక గిరిజన తెగల నాయకుడు బిర్సా ముండా. బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాత్రంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు . కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనది. అతని చిన్నప్పుడు మిషనరీ పాఠశాలలో చదడంతో ఆయన పాశ్చాత్య దేశాల చరిత్ర, ఆధునిక శాస్త్రవిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకున్నాడు. ఫలితంగా బ్రిటీష్ పాలకుల అణిచివేత, దోపిడిని అర్థం చేసుకున్నాడు.

## గొప్ప గిరిజన నాయకుడుగా ఎదిగి..

బ్రిటీష్ పాలకుల దోపిడీకి గురవుతున్న గిరిజనులను ఆ దోపిడీ నుండి రక్షించడానికి, వారి భూమిని కోల్పోకుండా నిరోధించడానికి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారు. అతను ముండా తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు, దీనిని "ఉల్గులన్" అని పిలుస్తారు. ఇది 19వ శతాబ్దం చివరిలో ప్రారంభమైంది. బిర్సా ముండా చోటా నాగ్‌పూర్, బెంగాల్, ఒడిశా అడవుల్లోని వివిధ గిరిజన తెగల ప్రజలను ఏకం చేశాడు. ఆయన బిర్సైట్ అనే కొత్త మత విశ్వాసాన్ని సృష్టించి, సామాజిక న్యాయం, మతపరమైన విషయాలను సాంప్ర దాయ ముండా విశ్వాసాలను మిళితం చేశాడు. చోటా నాగ్‌పూర్ కౌలు చట్టానికి ఏర్పాటుకు దారితీసింది బ్రిటీష్ దోపిడీకి వ్యతిరేకంగా బిర్సా ముండా చేసిన పోరాటమే. ఈ చట్టం గిరిజన ప్రజల నుండి గిరిజనేతరులకు భూమిని పంపకం చేయడాన్ని అడ్డుకట్ట వేసింది. బిర్సా ముండాను అతని అనుచరులు "భగవాన్" లేదా "బిర్సా భగవాన్" అని పిలిచేవారు, ఎందుకంటే అతను వారిని బ్రిటీష్ పాలకులు, వ్యాపారుల దోపిడీ, పీడన, ఇబ్బందుల నుండి రక్షించడానికి బ్రిటీష్ వారి నుండి గిరిజన తెగల ప్రజలను విడిపించడానికి వచ్చిన దేవుడని వారు నమ్ముతారు. గొప్ప గిరిజన నాయకునిగా భగవాన్ బిర్సా ముండా జన్మదినమైన నవంబర్ 15ని ప్రతీ సంవత్సరం "జన జాతీయ గౌరవ్ దివస్"గా జరుపుకోవాలని 2023 సంవత్సరంలో ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఆయన పుట్టినరోజును "జనజాతీయ గౌరవ దివస్"గా ఘనంగా నిర్వహిస్తున్నారు. భగవాన్ బిర్సా ముండా వారసత్వం ఎల్లప్పుడూ ఆదివాసీలు, దళితులు, ఇతర అణగారిన వర్గాలకు వారి సామాజిక న్యాయ సాధనలో స్ఫూర్తినిస్తూనే ఉంది.



**గుగులోత్‌కిషన్ నాయక్.** (విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు )

((**గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు** )